RNI No : APTEL 2020/80757

www.sreeprasthanam.in

# శ్రీ ప్రస్థానం

మన దేశం..మన హక్కు

తెలుగు దినపత్రిక

కర్నూలు సంపుటి : 04 సంచిక : 87

గురువారం 01-08-2024

పేజీలు :04 వెల:రూ.2.00

## కంది పంటలో వేరుకుళ్ళు పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి...ఏవో రవి

మద్దికేర,ప్రస్తుత పరిస్థితులలో కంది పంటలో వ్యాప్తి చెందుతున్న వేరుకుళ్ళు రైతులు అప్రమత్తంగా ఉండాలని మద్దికేర మండల వ్యవసాయ అధికారి రవి తెలియజేశారు. సోమవారం రోజున మండల వ్యవసాయ అధికారి రవి యడవలి రేవన్యూ గ్రామానికి సంబందించిన రైతుల పొలాలలో కంది పంటను పరిశీలించారు.రైతు పొలంలో వేరుకుళ్ళు తెగులు గమనించడడం జరిగిందనీ,దీనివల్ల కంది పంటలో ఆకులపై పసుపు రంగు మచ్చలు ఏర్పడి నెమదిగా పూర్తిగా పసుపు రంగులోకి మారి,మొక్కలోని కాండం కుళ్ళి పోయి, మొక్కలు పూర్తిగా వాడిపోయి చనిపోవటం గమనించటం జరిగిందని ఆయన తెలియజేశారు. దీని నివారణకు తక్షణమే లీటర్ నీటికి 3గ్రాముల కాపర్ ఆక్సిక్లోరైడ్ (బ్లైటాక్స్ ) మరియు ప్లాంటో మైసిన్ 0.2 గ్రాములు కలిపి మొక్కల కాండం బాగా తడిచే విదంగా పిచికారీ చేయవలసినదిగా రైతులకు తెలియజేశారు. ఈ మందును పిచికారి చేయడం వలన కంది పంటలో వేరు కుళ్ళును నివారించవచ్చుని మండల వ్యవసాయ అధికారి రవి రైతులకు తెలియజేశారు.

## విలేఖరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా " శ్రీ ప్రస్థానం దినపత్రికలో " పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, సిసి ఇంచార్జులు, మండల స్థాయి పాత్రికేయులు కావలెను. సమాజంలో జరిగే ప్రతి విషయాన్ని ప్రజల ముంగిటకు తీసుకెళ్లాలనే ఆసక్తి, అనుభవం ఉన్నవారికి ప్రధాన్యత ఉంటుంది.

పెరుమాళ్ళ వర ప్రసాద్

సంప్రదించవలసిన నంబర్లు

94916 28386 85220 22029

Land Line No : 08517 224194

# ఏపీ మంత్రివర్గ సమావేశం వాయిదా

అమరావతి : ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ సమావేశం వాయిదా పడింది. ఆగస్టు 2న ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరుగవలసిన సమావేశం వివిధ ప్రభుత్వ కార్యాక్రమాల వల్ల వాయిదా వేశారు. రేపటి నుంచి రెండు రోజుల పాటు పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఉండడంతో సమావేశాన్ని వాయిదా వేసుకున్నారు.పింఛన్ల పంపిణీని పండుగ వాతావరణంలోఅన్ని నియోజకవర్గాలు, గ్రామాల్లో



ముఖ్యమంత్రి, మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధుల సమక్షంలో నిర్వహించాలని గతంలో ప్రభుత్వం నిర్ణయించింది. దీంట్లో భాగంగా మంత్రులు కూడా పంపిణీలో పాల్గొననున్న దృష్ట్యా ఈ మంత్రి వర్గ సమావేశాన్ని వారం చివరల్లో నిర్వహించనున్నారు.గత ఎన్నికల్లో ప్రజలకు కూటమి ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఆర్టీసీ బస్సు లో మహిళలకు ఉచిత ప్రయాణం, ఇళ్ల పంపిణీ తదితర హామీలపై మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. ఆయా శాఖల ఉన్నతాధికారులు సమావేశంలో చర్చించాల్సిన అంశాలను, ప్రతిపాదనలను సాధారణ పరిపాలన శాఖకు అందజేయాలని ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్యకార్యదర్శులు, కార్యదర్శులకు ఏపీ ప్రభుత్వ ప్రధానకార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ ఆదేశాలు జారీ చేశారు.

# పెన్షన్ల పంపిణీకి ఏర్పాట్లు పూర్తి

అమరావతి,జూలై31: ఆంధ్రప్రదేశ్‌లో వరుసగా రెండో నెల సామాజిక పెన్షన్లను ఒకటో తేదీన ఉదయమే పంపిణీ చేయనున్నారు. ఉదయం 6 గంటల నుంచి పంపిణీ చేసేందుకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. పెంచిన పెన్షన్ మొత్తాల పంపిణీలో ప్రజాప్రతినిధులు, మంత్రులు పాల్గనాలని ఇప్పటికే సీఎం చంద్రబాబు సూచించారు. ఈ మేరకు అన్ని చోట్లా ప్రజాప్రతినిధులు భాగమయ్యేందుకు సన్నాహాలు చేసుకున్నారు. సీఎం చంద్రబాబు మడకశిర మండలం గుండుమలలో లబ్దిదారులకు ఇంటి దగ్గరే పింఛన్లు అందజేయనున్నారు. మల్బరీ నాట్లు, పట్టు పురుగుల షెడ్లను కూడా పరిశీలిస్తారు. కరియమ్మదేవి ఆలయాన్ని సందర్శించి, గ్రామస్థులతో సీఎం మాట్లాడనున్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కోసం ప్రభుత్వం రూ.2,737.41 కోట్లను ఇప్పటికే బ్యాంకుల నుంచి విడుదల చేసి.. గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల వేల్ఫేర్ ఆఫీసర్లకు చేర్చింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 64. 82 లక్షల మందికి గురువారం ఉదయం 6 గంటల నుంచే పెన్షన్ల పంపిణీని ప్రారంభించాలని సీఎస్ నీరభ్ కుమార్ ఆదేశాలు జారీ చేశారు. గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ఇంటింటికి వెళ్లి 1వ తేదీన 96 శాతం, 2న 100 శాతం పెన్షన్ల పంపిణీని పూర్తి చేయాలని స్పష్టం చేశారు. వఅద్ధులు, వితంతువులకు రూ.4 వేలు, వికలాంగులకు రూ.6 వేలు అందిస్తున్నారు. జూలై ఒకటో తేదీన గుంటూరు

### మడకశిరలో పంపిణీ చేయనున్న బాబు



జిల్లా పెనుమాకలోని ఎస్టీ కాలనీలో నివాసం ఉంటున్న బాణావత్ పాములు నాయక్ కుటుంబానికి చంద్రబాబు పింఛన్ అందజేశారు. పాముల నాయక్‌కు వృద్దాప్య పింఛన్, ఆయన భార్యకి కూడా రాజధానిలో భూమిలేని వారికి ఇచ్చే పింఛన్, కూతురు సాయికి వింతంతు పింఛన్ అందజేశారు. పింఛన్ పంపిణీ తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు గ్రామంలోని మసీదు సెంటర్‌లో ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం పెంచిన పింఛన్‌తోపాటు మూడు నెలల బకాయిలను కూడా అందజేసినట్టు చెప్పారు. ప్రతి కుటుంబం తమ పిల్లలను చదివించుకుంటే మంచి భవిష్యత్ ఉంటుందన్నారు చంద్రబాబు. తాను తొలి పింఛన్ ఇచ్చిన కుటుంబానికి ఇల్లు కట్టించి ఇచ్చే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంని హామీ ఇచ్చారు. చుట్టూ పక్కా భవనాలు ఉంటే ఈ ఒక్క కుటుంబం మాత్రం పూరిగుడిసెలో ఉందని చెప్పారు. తర్వాత వారం రోజుల్లోనే ఇంటి నిర్మాణ పనులు కూడా ప్రారంభమయ్యేలా చూశారు. చంద్రబాబు నాలుగు వేల పెన్షన్ ను ఎన్నికల హామీగా ఇచ్చారు. వెంటనే అమలు ప్రారంభించారు. గత మూడు నెలల బకాయిలుతో కలిసి ఏడు వేల రూపాయలు గత నెలలో పంపిణీ చేశారు. ఈ నెల నుంచి ఒక్కొక్కరికి నాలుగు వేల పెన్షన్ అందనుంది.

## కుప్పంలో వైసీపీ ఖాళీ అవుతోంది.. టీడీపీ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ సంచలన వ్యాఖ్యలు



అమరావతి : ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రాతినిథ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంలో వైసీపీకి ఎదురుదెబ్బ తగిలింది. ఐదుగురు వైసీపీ కౌన్సిలర్లు, 15 మంది ఎంపీటీసీ సభ్యులు టీడీపీలో చేరారు. ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ సారథ్యంలో స్థానిక ప్రజాప్రతినిధులు ఉండవల్లికి వచ్చారు. అక్కడ పార్టీ అధినేత చంద్రబాబు సమక్షంలో పచ్చ కండువా కప్పుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నెలన్నర రోజులుగా చంద్రబాబు నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి తాము టీడీపీలో చేరుతున్నామని తెలిపారు. వైనాట్ 175 అన్నారు.. కుప్పంలో రౌడీయిజాన్ని పెంచి పోషించారని.. కుప్పంను సర్వనాశనం చేశారని ధ్వజమెత్తారు. అనంతరం కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ.. కుప్పం నియోజకవర్గానికి చెందిన మరికొందరు వైసీపీ నాయకులు కూడా టీడీపీలో చేరబోతున్నారని తెలిపారు. కుప్పంలో తొందరలోనే వైసీపీ ఖాళీ అవుతుందని జోస్యం చెప్పారు.

## ఇరిగేషన్ పనుల్లో 200కోట్ల అవినీతి

### ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి



నెల్లూరు,జూలై31: గత వైసీపీ ప్రభుత్వంలో సర్వేపల్లి నియోజకవర్గంలో ఇరిగేషన్ పనులకు సంబంధించి రూ.200కోట్ల అవినీతి జరిగినట్లు ఎమ్మెల్యే, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆరోపించారు. వైసీపీ మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ ప్రాతినిధ్యం వహించిన సర్వేపల్లిలో పెద్దఎత్తున కుంభకోణం జరిగిందని ఆయన అన్నారు. నీటిపారుదల శాఖ పనులకు సంబంధించి ఒక్క పనీ చేయకుండానే కోట్లలో నిధులు స్వాహా చేశారని సోమిరెడ్డి చెప్పారు. ఈ సందర్భంగా అక్కంపేట, వీరంపల్లి ప్రాంతాల్లోని పలు ఇరిగేషన్ పనులను ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పరిశీలించారు. గత ఐదేళ్ల పాలనలో ఒకే పనికి ఒక్కో ఏడాది వేర్వేరుగా బిల్లులు పెట్టి నిధులు స్వాహా చేశారని ఆయన ఆరోపించారు. ఒక్క పార మట్టి తీయకుండా, ఒక్క చెట్టు కొట్టకుండానే బిల్లులు చేసుకున్నారని మండిపడ్డారు. 5ప్యాకేజీల పేరుతో మాజీ మంత్రి కాకాణి లెఫ్ట్, రైట్ నిధులు దోచుకున్నారని సోమిరెడ్డి ఆరోపించారు. పనులు చేయకుండానే బిల్లులు చేయాలని కాకాణి తమ గొంతుపై కత్తిపెట్టి బెదిరిస్తేనే తాము ఆ పని చేసినట్లు అధికారులు చెబుతున్నారని సోమిరెడ్డి చెప్పారు. వైసీపీ హయాంలో తన మాట వినని ఓ అధికారిని ఆయన శ్రీకాకుళం బదిలీ చేశారని, మిగిలిన వారినీ శ్రీకాకుళం వెళ్తారా అంటూ బెదిరించినట్లు ఎమ్మెల్యే ఆరోపించారు. తప్పు ఎవరు చేసినా తప్పే, ఎవ్వరినీ వదిలేది లేదని సోమిరెడ్డి హెచ్చరించారు.

## దేశంలోనే ఉత్తమ పారిశ్రామిక విధానాన్ని తీసుకొస్తాం : ఏపీ మంత్రి టీజీ భరత్

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో దేశంలోనే ఉత్తమ పారిశ్రామక విధానాన్ని తీసుకురానున్నామని ఏపీ మంత్రి భరత్ వెల్లడించారు. అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు తో సమీక్ష నిర్వహించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. 2014-19 వరకు చంద్రబాబు హయాంలో ఏపీలో పారిశ్రామిక విధానాన్ని కి ఆకర్షితులైన అనేక మంది పారిశ్రామిక వేత్తలు పరిశ్రమల



స్థాపనకు ముందుకు వచ్చారని వివరించారు.వైఎస్ జగన్ ప్రభుత్వం ఐదేండ్లలో పరిశ్రమల ఏర్పాట్లకు ఫ్రెండ్లీ వాతావరణం కల్పించలేకపోయారని ఆరోపించారు. గతంలో పెట్టుబడులకు పారిశ్రామకవేత్తలు భయపడే పరిస్థితి ఉండేదని ఆరోపించారు. రాష్ట్రంలోని నాలుగు ప్రాంతాల్లో పారిశ్రామకి క్లస్టర్లు ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు సూచించారని వెల్లడించారు.ఫుడ్ ప్రాసెసింగ్, ఇండస్ట్రీయల్ పాలసీ, ఎంఎస్ఎంఈ , క్లస్టర్ పాలసీని 45 రోజుల్లో తీసుకురానున్నామని తెలిపారు. ఏపీలో సహజ సిద్ధమైన వనరులున్నాయని, వాటిని వినియోగించుకుని ముందుకు వెళ్తామని వివరించారు. మల్లవల్లి పారిశ్రామికవాడలో భూముల ధరల తగ్గింపుపై చర్చ జరిగిందన్నారు. ప్రస్తుతం ఓర్వకల్లు, కృష్ణపట్నం, ఏపీ బల్క్‌డ్రగ్ పార్క్, కడప జిల్ల కొప్పర్తిలో క్లస్టర్లున్నాయని తెలిపారు.కొత్తగా కుప్పం, లేపాక్షి, శ్రీకాకుళం జిల్లా మొల్లపేట, ప్రకాశం జిల్లా దోనకొండలో పారిశ్రామిక క్లస్టర్లను అభివృద్ధి చేయనున్నామని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పెట్టుబడిదారులు, పారిశ్రామిక వేత్తలు ఏపీకి క్యూ కడుతున్నారని వెల్లడించారు. సుమారు 75 వేల కోట్ల రూపాయల వ్యయం కాగల బీపీసీఎల్ ఇండస్ట్రీ ఏపీకి రాబోతుందని వివరించారు.

## వయనాడ్ విలయం.. కేరళను ముందే హెచ్చరించాం : అమిత్ షా

న్యూఢిల్లీ: భారీ వర్షాల నేపథ్యంలో కొండచరియలు విరిగిపడే అవకాశం ఉందని కేరళ ప్రభుత్వాన్ని ముందే హెచ్చరించినట్లు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తెలిపారు. ఈ ప్రకృతి వైపరీత్యం గురించి పినరయి విజయన్ నేతృత్వంలోని కేరళ ప్రభుత్వాన్ని వారం రోజుల ముందే అప్రమత్తం చేసినట్లు చెప్పారు. ఈ మేరకు కేరళలో చోటు చేసుకున్న ప్రకృతి వైపరీత్యంపై పార్లమెంట్‌లో ప్రకటన చేశారు.'కొండచరియలు విరిగిపడే అవకాశం ఉందని కేరళ ప్రభుత్వాన్ని ముందే హెచ్చరించాం. ఈ ముప్పు గురించి జులై 23నే అప్రమత్తం చేశాం. దక్షిణాది రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసి.. కేంద్రం తొమ్మిది ఎన్డీఆర్ఎఫ్ బృందాలను కేరళకు పంపింది. కానీ, కేరళ ప్రభుత్వం మాత్రం ఎలాంటి చర్యలూ తీసుకోలేదు. సకాలంలో ప్రజలను తరలించలేదు. ఎన్డీఆర్ఎఫ్ బృందాల రాకతో పినరయి విజయన్ ప్రభుత్వం



అప్రమత్తమై ఉండి ఉంటే.. ఇప్పుడు ఇన్ని మరణాలు సంభవించేవి కావు. ఏది ఏమైనప్పటికీ రాజకీయాలకు అతీతంగా కేరళ ప్రభుత్వానికి, ప్రజలకు అండగా నిలవాల్సిన సమయం ఇది' అని అమిత్‌షా పేర్కొన్నారు. ప్రకృతి వైపరీత్యాల గురించి కనీసం ఏడు రోజుల ముందుగానే హెచ్చరికలు ఇవ్వగల నాలుగు దేశాల్లో భారత్ కూడా ఒకటని ఈ సందర్భంగా అమిత్ షా పార్లమెంట్‌కు తెలిపారు.

# మచిలీపట్నం బీచ్ కి మహర్దశ

- ఐదేళ్ల జగన్ పాలనలో పర్యాటకాన్ని పడకేయించారు
- అర్బన్‌న్రాఫ్ట్రక్చర్ డెవలప్మెంట్ అథారిటీతో కలిసి వసతులు కల్పిస్తాం
- దేశంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాలకు పోటీగా మంగినపూడి బీచ్ అభివృద్ధి చేస్తాం

-- గనులు, భూగర్భ వనరులు ఒ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర

బందరుకు మణిహారంలా నిలిచే మంగినపూడి తీరాన్ని దేశంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాలకు పోటీగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు ఒ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. అర్బన్‌న్రాఫ్ట్రక్చర్ డెవలప్మెంట్ అథారిటీ ప్రతినిధి కిరణ్



తో కలిసి మంగినపూడి బీచ్ సందర్శించారు. వసతులు, రక్షణ చర్యలు గురించి పర్యాటకులను అడిగి తెలుసుకున్నారు. గతంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో బీచ్ లో అనేక అభివృద్ధి పనులు చేశామని, తర్వాత అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి పనుల్ని పడకేయించారని మండిపడ్డారు. అభివృద్ధి పనులు చేయకపోగా ఉన్న పనుల్ని కూడా నాశనం చేశారు. మట్టి అమ్ముకుని బీచ్ పరిసరాలను నాశనం చేశారు. తీర ప్రాంతంలో విధ్వంసం సృష్టించారు. కూటమి అధికారంలోకి వచ్చాక మంగినపూడి బీచ్ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాలికలు రూపొందిస్తున్నాం అన్నారు. త్వరలోనే ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో బీచ్ పరిసరాల్లో సదుపాయాలు కల్పిస్తాం అన్నారు. అవసమైన మేరకు హోటల్స్, రిసార్ట్స్, బీచ్ డెవలప్మెంట్ కార్యక్రమాలకు శ్రీకారం చడతాం. భద్రతతో కూడిన ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పాటు చేస్తామని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

## నేడు శ్రీశైలంలో సిఎం చంద్రబాబు పర్యటన

### కృష్ణమ్మకు జలహారతి ఇవ్వనున్న సిఎం

నంద్యాల,జూలై31: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం శ్రీశైలంలో పర్యటించనున్నారు. స్వామి, అమ్మవార్లను దర్శించుకుని కృష్ణమమకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈ నేపథ్యంలో అధికారులు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. నల్లమల శ్రీశైలం అడవులను గ్రేహౌండ్స్, బాంబుస్క్వాడ్, స్పెషల్ పార్టీ పోలీసులు జల్లెడ పడుతున్నారు. శ్రీశైలం ఆలయం, జలాశయం వద్ద ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ రాజకుమారి, ఎస్పీ అధిరాజ్ సింగ్ రానా పరిశీలించారు. అనంతరం సుండిపెంట ప్రజావేదిక, హెలిప్యాడ్ ప్రాంతాలను వారు పరిశీలించారు. హెలిప్యాడ్ వద్ద బాంబు, డాగ్ స్క్వాడ్లతో పోలీసులు సైతం ముమ్మర తనిఖీలు చేస్తున్నారు. సీఎం పర్యటన విజయవంతం అయ్యేలా పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అన్ని శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గురువారం ఉదయం 9:50గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబు సున్నిపెంట హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. అనంతరం స్వామిఅమ్మవార్లను దర్శించుకుంటారు. శ్రీశైల ప్రాజెక్టు వద్ద జలహారతి కార్యక్రమాన్ని చంద్రబాబు నిర్వహిస్తారు.

## కేజ్రీవాల్, సిసోడియా, కవితపై విచారణ వాయిదా



ఢిల్లీ మద్యం కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, మంత్రి సిసోడియా, ఎంఎల్‌సి కవితపై విచారణను రౌస్ అవెన్యూ కోర్టు మరోసారి వాయిదా వేసింది. మళ్లీ ఆగస్టు 9న విచారిస్తామని కోర్టు స్పష్టం చేసింది. ముగ్గురినీ వర్చువల్‌గా కోర్టులో సిబిఐ అధికారులు హాజరుపరిచారు. లిక్కర్ స్కామ్‌లో తుది ఛార్జిషీట్ దాఖలు చేశామని గతవారం కోర్టుకు సిబిఐ తెలిపింది. కవితపై సిబిఐ దాఖలు చేసిన ఛార్జిషీట్‌ను కోర్టు పరిగణనలోకి తీసుకుంది. ఛార్జిషీట్ చూసి స్పందించేందుకు కవిత తరఫు న్యాయవాదులు సమయం కోరారు. ఇడి కేసులో కవిత జ్యుడీషియల్ రిమాండ్?ను ట్రయల్ కోర్టు పొడిగించింది. ఆగస్టు 13వ తేదీ వరకు లిక్కర్ స్కామ్ కేసులో ఎమ్మెల్సీ కవిత జ్యుడిషియల్ రిమాండ్ ను పొడిగించింది.

# సంపాదకీయం

గురువారం 01-08-2024

## వయనాడ్ విలయం

గాడ్స్ ఓన్ కంట్రీ అని చెప్పుకునే కేరళ విలపిస్తోంది. ఈ రాష్ట్రంపై ప్రకృతి మళ్లీ పగబట్టింది. భారీ వర్షాలకు జరిగిన విపత్తు, కేరళను ఘోరంగా దెబ్బతీసింది. భారీవర్షాలకు కొండచరియలు విరిగిపడిన దారుణఘటనలో మృతులసంఖ్య పెరుగుతోంది. ప్రకృతి సౌందర్యానికి నిలయం దక్షిణ భారత దేశంలోని కేరళ రాష్ట్రం. ఈ రాష్ట్రంలో కొబ్బరి చెట్లు.. నదులు.. కొండలు పర్యాటకులను ఆకర్షిస్తుంటాయి. దక్షిణ భారత దేశంలో ఎక్కువ మంది టూరిస్టులు సందర్శించే రాష్ట్రం కేరళనే. అయితే ఈ కేరళపై కొన్నేళ్లుగా ప్రకృతి కన్నెర్రజేస్తోంది. కరోనా సమయంలో దేశంలోనే తొలి కేసు కేరళలోనే నమోదైంది. అక్షరాస్యతలో అగ్రస్థానంలో ఉన్న కేరళ నుంచి లక్షల మంది వివిద దేశాల్లో స్థిరపడ్డారు. ఇక వైద్య రంగంలో ఎక్కువ మంది ఉన్న రాష్ట్రం కూడా కేరళనే. అయినా ఇక్కడ వైరస్‌లు, వ్యాధులు విజృంభిస్తున్నాయి. కరోనా, బర్డ్‌ఫ్లూ, నిఫా ఇలా వరుస వైరస్‌లు కేరళవాసులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఇక వైరస్‌లతోపాటు.. తాజాగా భారీ వర్షాలు, వరదలు కేరళను ముంచెత్తుతున్నాయి. వరదలకు వందల మంది మృత్యువాత పడుతున్నారు. నాలుగేళ్ల క్రితం వచ్చిన వరదలు కేరళలో విళయం సృష్టించాయి. తాజాగా కేరళలో వర్షాలకు కొండచరియలు విరిగిపడ్డాయి. వాయనాడ్‌లోని ముండక్కై, చూరల్‌మల గ్రామాల్లో పలుచోట్ల కొండచరియలు విరిగిపడడంతో వందల మంది వాటికింద చిక్కుకుపోయారు. మంగళవారం తెల్లవారుజామున ఈ ఘటనల జరిగింది. దీంతో చాలా మంది నిద్రలోనే కొండచరియల కింద కూరుకుపోయారు. టీ ఎస్టేట్ కార్మికులు నివసించే ప్రాంతం కావడంతో చాలా మంది కూలీలు వాటికింద కూరుకుపోయినట్లు అధికారులు పేర్కొంటున్నారు. అధిఇప్పటిదాకా 120 మంది చనిపోయారు. గాయపడిన వారి సంఖ్య కూడా పెరుగుతోంది. చురల్‌మలా గ్రామం పూర్తిగా ధ్వంసమైంది. కొండచరియల్లో 400 మంది కుటుంబాలు చిక్కుకున్నాయి. ఘటనాస్థలికి వెళ్లే రోడ్డు మార్గాలు ధ్వంసం అయ్యాయి. వరదలో మృతదేహాలు కొట్టుకువస్తున్నాయి. భారీ వర్షాల కారణంగా సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడింది. వయనాడ్ లోయ ప్రాంతాలకు రెడ్ అలర్ట్ జారీ అయింది. కొండ చరియలు విరిగిపడిన ఘటనలో మృతుల సంఖ్య పెరుగుతోంది. సహాయక చర్యలు కొనసాగుతున్నా కొద్దీ మృతదేహాలు వెలుగులోకి వస్తున్నాయి. మరోవైపు వర్షం కారణంగా సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడుతుంది. పర్యటక ప్రాంతమైన మెప్పాడలో పరిస్థితి ఘోరంగా ఉంది. ఇక్కడి ముండకై ప్రాంతంలో భారీ సంఖ్యలో ప్రాణ నష్టం జరిగింది. ఇదిలాఉంటే.. అర్ధరాత్రి వేళ ప్రమాదం జరిగిన సమయంలో బాధితుల ఫోన్లు విపరీతంగా మోగినట్లు గుర్తించారు. ఫోన్ సంభాషణలు.. బాధితుల ఆక్రందనలను స్థానిక మీడియా ప్రత్యక్ష ప్రసారం చేసింది. తమను కాపాడాలంటూ ఫోన్ ల ద్వారా స్థానికులు వేడుకున్నారు. చురల్మల ప్రాంతంలోని ఓ మహిళ తమ వారికి ఫోన్ చేసి.. ఇల్లు మొత్తం శిథిలాల్లో చిక్కుకుపోయింది. అక్కడి నుంచి బయటకు లాగి ప్రాణాలు కాపాడాలని కోరుతున్నట్లు ఉంది. ఆమె బిగ్గరగా ఏడుస్తూ కాపాడండి అంటూ వేడుకుంది. పలువురు అర్ధరాత్రి ప్రమాదం జరిగిన సమయంలో తమ బంధువులు, స్నేహితులకు ఫోన్లు చేసి తమ కాపాడాలని వేడుకున్నారు. కొండచరియలు విరిగిపడిన ఘటనపై రాహుల్ గాంధీ తీవ్రగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తమ వాళ్ళను కోల్పోయిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వాయనాడ్ జిల్లాలోని విపత్తు ప్రదేశంలో కీలకమైన చురల్మల వద్దనున్న వంతెన కూలిపోవడంతో సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడింది. అయితే, కొండచరియలు విరిగిపడటంతో ఇళ్లు, వాహనాలు భారీగా ధ్వంసమయ్యాయి. ఈ ఘటనకు సంబంధించి వీడియో వైరల్ అవుతుంది. ఈ వీడియోనుచూస్తే ప్రమాద తీవ్రత ఏ స్థాయిలో ఉందో అర్థమవుతుంది. ఈ వీడియోలో కొండచరియలు విరిగిపడటంతో ఇళ్లు, వాహనాలు, చెట్లు ధ్వంసమయ్యాయి. కేరళను ఆదుకోవాలని రాజ్యసభలో కేంద్రానికి కేరళ ఎంపీలు విజ్ఞప్తి చేశారు. కేరళకు తక్షణం రూ. 5 వేల కోట్లు కేటాయించాలని ఎంపీలు కోరారు. వయనాడ్ విపత్తును జాతీయ విపత్తుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. మరోవైపు కోజికోడ్, మలప్పురం, వాయనాడ్ కాసరగోడ్ జిల్లాలకు వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. అదేవిధంగా పతనంతిట్ట, అలప్పుజా, కొట్టాయం, ఎర్నాకులం, ఇడుక్కి, త్రిసూర్ పాలక్కాడ్‌లలో ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. కేరళలోని వాయనాడ్‌లోని మెప్పడి పంచాయతీలో కొండచరియలు విరిగిపడటంతో భారీ నష్టం వాటిల్లిందని భారత సైన్యం వెల్లడించింది. వందలాది మంది చిక్కుకుపోయి ఉంటారని భావిస్తున్నారు. పౌర అధికారానికి సహాయం అందించమంటూ అభ్యర్థనను అందుకున్న సైన్యం.. ప్రతిస్పందనగా 122 ఇన్‌ఫాంట్రీ బెటాలియన్ (టెరిటోరియల్ ఆర్మీ) రెండు బృందాలు, కన్నూర్‌లోని డిఎస్‌సి సెంటర్ నుండి రెండు కంటెంజెంట్లు సహా నాలుగు బృందాలను సమీకరించింది.

# వయనాడ్ విపత్తులో 163కు చేరిన మృతులు



### కొనసాగుతున్న సహాయక చర్యలు
### ఆనవాళ్లు లేకుండా పోయిన పలు గ్రామాలు





తిరువనంతపురం,జూలై31: వయనాడ్ ప్రకృతి విపత్తులో కొందరు సురక్షితంగా బయటపడి మంగళవారం వేకువజామున జరిగిన విధ్వంసాన్ని గుర్తు చేసుకొని వణికిపోతున్నారు. కేరళలోని వయనాడ్‌లో కొండ చరియలు విరిగిపడిన ఘటనలో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. ఇప్పటివరకు 163 మంది చనిపోయినట్లు కేరళ వైద్యారోగ్య శాఖ బుధవారం ఉదయం తెలిపింది. మరో 91 మంది గల్లంతైనట్లు అధికారులు వెల్లడించారు. ఈ ప్రమాదంలో గాయపడిన సుమారు 191 మంది ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. వయనాడ్‌లో విపత్తు నిర్వహణ బృందాలు, సైనికులు సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు. కేరళలోని వయనాడ్ జిల్లా మెప్పడి, మండక్కై, చూరాల్‌మల, అట్టామల, నూల్‌పుజా గ్రామాల్లో సోమ, మంగళవారాల్లో భారీ వర్షాలు బీభత్సం సృష్టించాయి. కొండ చరియలు విరిగిపడి గ్రామాల ఆనవాళ్లు లేకుండా పోయాయి. వందల ఇళ్లు నేలమట్టమయ్యాయి. వందల మంది బురద మట్టిలో కూరుకుపోయారు. మరోవైపు ఈ గ్రామాల్లోని టీ, కాఫీ తోటల్లో పనిచేసే 600 మంది వలస కూలీల ఆచూకీ దొరకడం లేదని సమాచారం. సోమవారం అర్ధరాత్రి సమయంలో గ్రామస్థులంతా నిద్రలో ఉండగా ఒక్కసారిగా కొండ చరియలు విరిగిపడ్డాయి. దీంతో కొండ ప్రాంతం విధ్వంసమైంది. ఇళ్లన్నీ నేలమట్టమయ్యాయి. బురద మట్టిలో కూరుకుపోయిన గ్రామస్థులు ఆ మట్టిలోనే కలిసిపోయారు. తొలుత మండక్కై ప్రాంతంలో కొండచరియలు విరిగిపడ్డాయి. సమాచారమందుకున్న సహాయక సిబ్బంది వెంటనే అక్కడకు వెళ్లి సహాయక చర్యలు చేపట్టారు. కొంత మంది బాధితులను సమీపంలోని చూరాల్‌మలలోని వెల్లారిమల పాఠశాలవద్ద ఏర్పాటు చేసిన సహాయక శిబిరానికి పంపించారు. మంగళవారం తెల్లవారు జామున 4.10 గంటలకు ఈ పాఠశాల సమీపంలో మరోసారి కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో శిబిరం సహా చుట్టుపక్కల ఇళ్లు, దుకాణాలు బురదలో కూరుకుపోయాయి. అనేక వాహనాలు అందులో ఇరుక్కుపోయాయి. చూరాల్‌మల గ్రామంలోని కొంత భాగం తుడిచి పెట్టుకుపోయింది. మండక్కైలో మంగళవారం మధ్యాహ్నం మరోసారి కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనలపై సుదర్శన్ అనే డ్రైవర్ తన అనుభవాలను వివరించారు. మంగళవారం తెల్లవారుజామున 1.30 గంటలకు మెలకువ వచ్చింది. ఎప్పుడూ వినని నీటి ప్రవాహన శబ్దాలు వినిపించాయి. వెంటనే లేచాను. కరెంటు లేదు. చుట్టూ చీకటి అలుముకుంది. ఇన్వర్టర్ కూడా పని చేయడం లేదు. ఇంట్లో ఉన్న పరిస్థితి చూస్తే అది నీటిలో కొట్టుకు పోయిందని అర్థమైంది. ఇంటి బయట ఉండాల్సిన నా జీపు తలుపులు పగలగొట్టుకొని ఇంట్లోకి వచ్చేసింది. ఇంట్లో ఉన్న చాలా వస్తువులు పూర్తిగా నీట మునిగిపోయి ఉన్నాయి. రెండు అడుగులు కూడా వేయడానికి లేని పరిస్థితి ఉంది. ఏదోలా బయటకు వచ్చి చూస్తే మొత్తం మట్టి దిబ్బలే కనిపించాయని అన్నారు. వాయనాడ్‌లోని చూరల్‌మలలో ఉంటున్న సుదర్శన్ డ్రైవర్‌గా వర్క్ చేస్తున్నాడు. కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల గురించి పొరుగు వారితో మాట్లాడుతూ ఏం జరుగుతుందో అని భయపడ్డారు. అనుకున్నట్టే ఆ రాత్రి భయానక వాతావరణం వాళ్లకు అనుభవంలోకి వచ్చింది. మొదట ముండక్కై పట్టణాన్ని కొండచరియలు ముంచేశాయి. తర్వాత చూరల్‌మల గ్రామాన్ని కమ్మేశాయి. సుదర్శన్ భయపడింది వాళ్ల అమ్మ భవానీ కోసం. ఆమె క్యాన్సర్ రోగి. తన ఇంట్లో మరికాసేపు ఉంటే కచ్చితంగా తామూ మునిగిపోతామని గ్రహించి సుదర్శన తన తల్లిని తీసుకొని అతి కష్టమ్మీద టెర్రస్‌పైకి వెళ్లాడు. 'ఆ క్షణంలో మా అమ్మను రక్షించుకోవాలనే ఆలోచన ఒక్కటే నా బుర్రలో తిరుగుతోంది. ఎక్కడి వెళ్లాలో కూడా తెలియలేదు. మేడపై నుంచి ఆ భయానక దృశ్యాలు చూస్తూ వణికిపోయారు సుదర్శన్, వాళ్ల అమ్మ. సాయం చేసేందుకు కూడా వాళ్లకు ఎవరూ కనిపించలేదు. సాయం కోసం ఎదురు చూడటం.. వరద వస్తే కొట్టుకుపోవడంతో తప్ప వేరే దారి వాళ్లకు లేదు. 'చూరల్‌మల నది మా ఇంటి వెనుక 400 మీటర్ల దూరంలో ప్రవహిస్తుంది. మా ఇంటి చుట్టూ నదీ ప్రవాహమే కనిపించింద. ఇరుగు పొరుగు ఇళ్లు నీటిలో కొట్టుకు పోతున్నాయి. అప్పుడు మా అమ్మతో ఒకటే చెప్పాను. 'ఈ ప్రపంచంలో మనకు నూకలు చెల్లాయని... తర్వాత మన ఇల్లే కొట్టుకుపోవచ్చని అన్నాను.'అని సుదర్శన గుర్తు చేసుకున్నాడు. చుట్టుపక్కల ఇళ్లు కొట్టుకుపోతున్నా.. సుదర్శన ఇల్లు మాత్రం ప్రకృతి విధ్వంసాన్ని తట్టుకొని నిలబడింది. మొత్తం మూడుసార్లు కొండచరియలు విరిగిపడినా వాళ్లు సురక్షితంగా బయటపడ్డారు. వారికి సమీపంలో ఉంటే ఓ కుటుంబంలోని 11 మంది సభ్యులు కనిపించకుండా పోయారు. తను ప్రమాదంలో ఉంటున్న సుదర్శన కొందరిని రక్షించగలిగాడు. సాయం చేయాలని కేకలు వేసిన వారి ఇంటిపైకి నిచ్చెనతో వెళ్లి వారిని తన ఇంటి డాబాపైకి తీసుకొచ్చాడు. ఇలా 20 మందిని రక్షించాడు. సుదర్శన ఇంటితోపాటు జీవనోపాధి అయిన జీపు కూడా పోయింది. ఇప్పుడు లైఫ్‌ను మొదటి నుంచి స్టార్ట్ చేయాలని సుదర్శన్ అంటున్నాడు.

## కోనసీమ జిల్లాలను చుట్టేసిన గోదావరి



కాకినాడ, జూలై 31కోనసీమ జిల్లాను గోదావరి చుట్టేసింది. కోనసీమ ప్రాంతంలో మెజార్టీ గ్రామాలు చెరువులను తలపిస్తున్నాయి. అలాగే పంట పొలాలు కొట్టుకుపోయాయి. మరోవైపు రంపచోడవరం ఏజెన్సీ ప్రాంతం కూడా అతాలకుతలం అయింది. చాలా గ్రామాలు నీటిలోనే ఉన్నాయి.గోదావరి మహోగ్రరూపం దాల్చింది. భద్రాచలం వద్ద గోదావరి 54 అడుగులకు చేరింది. దీంతో అక్కడ మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ధవళేశ్వరం వద్ద రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ధవళేశ్వరం వద్ద గోదావరి నీటిమట్టం 15.30 అడుగులకు చేరింది. 175 గేట్లు ఎత్తి దిగువకు 15.36 క్యూసెక్కుల నీరు సముద్రంలోకి వదులుతున్నారు. 9,000 క్యూసెక్కుల నీటిని తూర్పు, పశ్చిమ, మధ్య డెల్టా కాల్వలకు విడుదల చేశారు. దీంతో లంక గ్రామాలన్నీ ముంపులో ఉన్నాయి. కోనసీమ జిల్లాను గోదావరి చుట్టేసింది. కోనసీమ ప్రాంతంలో మెజార్టీ గ్రామాలు చెరువులను తలపిస్తున్నాయి. అలాగే పంట పొలాలు కొట్టుకుపోయాయి. మరోవైపు రంపచోడవరం ఏజెన్సీ ప్రాంతం కూడా అతాలకుతలం అయింది. చాలా గ్రామాలు నీటిలోనే ఉన్నాయి. కొన్ని గ్రామాలకు బయట ప్రపంచంతో రాకపోకలు నిలిచిపోయాయి.కోనసీమ జిల్లాల్లో సఖినేటిపల్లి మండలంలో గ్రామాల్లోకి వరద నీరు ముంచెత్తుతోంది. ముమ్మిడివరం మండలం గురజాపులంక, లంక ఆఫ్ ఠానేలంక, కూనలంక, చింతల్లంక, కాట్రేనికోన మండలం పల్లంకుర్రు, పి. గన్నవరం మండంలో శివాయులంక, చినకందపపాలెం గ్రామాల్లో ఇళ్లల్లోకి నీరు ప్రవాహిస్తోంది. గ్రామాల్లో నీరు నడుంలోతు ఉంది. దీంతో ప్రజలకు కంటిమీద కునుకు లేదు.ఆలమూరు మండలంలో బడుగువానిలంక, తోకలంక, అయినవిల్లి మండలంలో పుల్లపులంక, అయినవిల్లిలంక, శానిపల్లిలంక, పొట్టి లంకల్లోకి భారీగా వరద నీరు చేరుకుంది. రామచంద్రాపురం మండలం కోటిపల్లిలంక పూర్తిగా ముంపునకు గురవ్వడంతో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. కపిలేశ్వరపురం మండలం నారాయణలంక, కేదార్లంక, కోరుమిల్లి, అద్దంకివారి లంకల్లోని పంట పొలాల్లో వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తోంది.మామిడికుదురు మండలం అప్పనపల్లిలో బాలబాలాజీ ఆలయం రహదారి జలదిగ్బంధంలో చిక్కుకుంది. దీంతో ఆలయాన్ని తాత్కాలికంగా మూసివేశారు. అప్పనపల్లి పాటురేవు ప్రాంతం చెరువుల్లో మత్స్య సంపద వరదనీటి ప్రవాహానికి కొట్టుకుపోయింది. కోన సీమ జిల్లాల్లో ఆరు వేల ఎకరాల్లో పంట నీట మునిగింది. కూరగాయల పంటలు, అరటి తోటలు, బొప్పాయి, పండ్లు తోటలు, పూల తోటలు, తమలపాకుల పంటలు వరద నీటికి కొట్టుకుపోయింది. లంక గ్రామాల్లోని కొబ్బరి తోటల్లోకి వరద చేరింది. చాలా గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు నీట మునగడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. పశుగ్రాసం లేకపోవడంతో పశువులు అల్లాడిపోతున్నాయి. పశువులను పడవలపై తరలిస్తున్నారు.ఏజెన్సీ ప్రాంతాల్లో పరిస్థితి మరీ అధ్వాన్నంగా ఉంది. చాలా గ్రామాలు నీటిలోనే ఉన్నాయి. ఆయా గ్రామాలకు బాహ్య ప్రపంచంతో రాకపోకలు నిలిచిపోయాయి. వరద నీరు ఇళ్లల్లోకి చేరింది. దీంతో గిరిజనలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.



## నకిలీ హోలో గ్రామ్ స్టిక్కర్లతో మద్యం

నెల్లూరు, జూలై 31 వైసీపీ ప్రభుత్వ మద్యం పాలసీలో అక్రమాలు జరిగాయని కూటమి ప్రభుత్వం ఆరోపిస్తుంది. ఇటీవల అసెంబ్లీ సమావేశాల్లో సీఎం చంద్రబాబు గత ప్రభుత్వం మద్యం అమ్మకాలపై శ్వేతపత్రం విడుదల చేశారు. మద్యం విక్రయాల్లో రూ.18 వేల కోట్లకు పైగా అక్రమాలు జరిగాయని స్వయంగా సీఎం తెలిపారు. మద్యం విక్రయాలపై సీఐడీ విచారణకు ఆదేశిస్తామన్నారు. అయితే ఎక్సైజ్ శాఖలో జరిగిన అవకతవకలు ఒక్కొక్కటిగా వెలుగుచూస్తున్నాయి. నకిలీ హోలో గ్రామ్ స్టిక్కర్లతో మద్యం విక్రయాలు జరిగినట్లు అధికారులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. నకిలీ హోలో గ్రామ్ స్టిక్కర్లతో మద్యం అక్రమంగా సరఫరా చేసినట్లు అభియోగాలు వస్తున్నాయి. మద్యం డిపోల నుంచి కాకుండా నేరుగా ఉత్పత్తి కంపెనీల నుంచే షాపులకు మద్యం బాటిళ్లను తరలించారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. 13.68 కోట్ల మద్యం, బీరు బాటిళ్లకు హోలో గ్రామ్ స్టిక్కర్లకు సంబంధించి టెండర్లలోనూ అవకతవకలు జరిగినట్లు కూటమి నేతలు ఆరోపిస్తున్నారు. నకిలీ హోలో గ్రామ్ స్టిక్కర్లతో మద్యం పంపిణీ చేశారని, ఇందుకోసం టెండర్లను పక్కదారి పట్టించారని ఆరోపిస్తు?న్నారు. మద్యం హోలో గ్రామ్ టెండర్లపై విజిలెన్స్ విచారణలో అనేక కీలక అంశాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని కూటమి నేతలు అంటున్నారు.హోలో గ్రామ్ స్టిక్కర్ల పేరిట భారీ స్కామ్ జరిగినట్టు విజిలెన్స్ విచారణలో భయటపడిందని వార్తలు వస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా మద్యం బాటిళ్ల హోలో గ్రామ్ టెండర్లను కట్టబెట్టినట్టు విచారణలో తెలిందట. అనుభవం లేని కంపెనీలకు హోలో గ్రామ్ టెండర్లను బెవరేజెస్ కార్పోరేషన్ మాజీ ఎండీ వాసుదేవ రెడ్డి ఉద్దేశపూర్వకంగా కట్టబెట్టినట్టు విచారణలో తెలిసినట్లు సమాచారం.వైసీపీ ఎక్సైజ్ పాలసీపై సీఎం చంద్రబాబు ఇటీవల శ్వేతపత్రం విడుదల చేసిన సంగతి తెలిసిందే. వైసీపీ మద్యం విధానంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మద్య నిషేధం పేరుతో ఇష్టమొచ్చినట్లు రేట్లు పెంచి జగన్ జేబులు నింపుకున్నారని మండిపడ్డారు. పిచ్చి బ్రాండ్లు తెచ్చి పేదల ఆరోగ్యాలతో ఆడుకున్నారన్నారు. మద్యం అమ్మకాల్లో క్యాష్ మాత్రమే అంగీకరించేవారని, ఆన్ లైన్ విధానం పెట్టకుండా దోచుకున్నారని ఆరోపించారు. వైసీపీ పాలనలో మద్యం ధరలను 75 శాతం పెంచారని

సీఎం చంద్రబాబు అన్నారు.ఏపీలో గత ఐదేళ్లుగా మద్యం వ్యాపారాన్ని నేరుగా ప్రభుత్వమే నిర్వహిస్తోంది. వైసీపీ హయాంలో మద్యం విక్రయాల్లో అక్రమాలు జరిగాయని టీడీపీ ఆరోపిస్తోంది. మద్యం పాలసీలో అక్రమాల మాటటుంచితే గత ఐదేళ్లలో ప్రభుత్వం అమ్మిన బ్రాండ్లను మాత్రమే జనం కొనాల్సి వచ్చేది. ఊరుపేరు లేని బ్రాండ్లతో పాటు దేశంలో ఎక్కడా లేని మద్యం బ్రాండ్లు ఏపీలో మాత్రమే విక్రయించేవారు. నాసిరకం మద్యం, డిస్టిలరీల్లో తయారై నేరుగా దుకాణాలకు చేరిపోయే మద్యంపై పెద్ద ఎత్తున విమర్శలు వచ్చినా వైసీపీ ప్రభుత్వం వాటిని ఖాతరు చేయలేదు. సంపూర్ణ మద్య నిషేధం అంటూ అధికారంలోకి వచ్చిన ఆ పార్టీ ఐదేళ్లలో మద్యంపై వచ్చే ఆదాయాన్ని రెట్టింపు చేసింది. మద్యం ధరల్ని గణనీయంగా పెంచేసి విక్రయాలు జరిపారు.

## విద్యారంగాన్ని పరిరక్షించండి:యుటిఎఫ్

బద్వేలు,రాష్ట్రంలో గత ప్రభుత్వం అమలు జరిపిన విద్యారంగా సంస్కరణ ఫలితంగా రాష్ట్ర విద్య వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. ప్రభుత్వ పాఠశాలలు నిర్వీర్యం అవుతున్నాయి. ప్రభుత్వ పాఠశాలల బాగు కొరకు తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి లక్ష్మీ రాజా,జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ జాబీర్ తెలియజేశారు. బుధవారం రాయచోటి కలెక్టరేట్లో డిఆర్ఓ నుకలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ మేనేజ్మెంట్ లలో పని చేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలు సుదీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్నాయి పెరిగిన పనిభారంతో పాటు సమస్యలు పరిష్కారం కాక ఉపాధ్యాయులలో అసంతృప్తి తీవ్ర స్థాయిలో ఉన్నది కనుక క్రింది తెలిపిన సమస్యలకు తగినపరిష్కారంచూపవలసిందిగాను తద్వారా ప్రభుత్వ విద్యారంగాన్నిపరిరక్షించాల్సిందిగా కోరుతున్నామన్నారు. జి. వో 117 రద్దు చేసి జిఓ ఎంఎస్ నం.5 ప్రకారం టీచర్లను కేటాయించాలి,ప్రీప్రైమరితో బాటు 1 నుండి తరగతులను ఒకే పాఠశాలగా నడపాలి. రాష్ట్ర వ్యాప్తంగా ఒకే సిలబస్ ఒకే పరీక్షా విధానం అమలు చేయాలి.ఉన్నత పాఠశాలలో రెండు మీడియంలను సమాంతరంగా కొనసాగించాలి,ఉపాధ్యాయులను బోధనేతర పనుల నుండి మినహాయించాలి. పనిభారం తగ్గించాలి.ఉన్నత పాఠశాలలో నాన్ టీచింగ్ సిబ్బందిని నియమించాలి.ఒక కిలోమీటర్ పైబడి దూరం నుండి వచ్చే విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పించాలి.స్థానిక ప్రాంతాల పరిస్థితులను బట్టి మధ్యాహ్న భోజన పథకం మెనూ సవరించాలి.మున్సిపల్ ఉన్నత పాఠశాలల్లో పోస్టులను అప్గ్రేడ్ చేయాలి, ప్రమోషన్లు, బదిలీలు వెంటనే జరిపించాలి.మున్సిపల్ టీచర్ల పిఎఫ్ సమస్యను వెంటనే పరిష్కారం చేయాలి,గిరిజన ప్రాంతాలలో ప్లస్ టూ స్కూల్స్ ను ఏర్పాటు చేయాలి,గిరిజన సంక్షేమ పాఠశాలల్లో పనిచేస్తున్న భాషా వాలంటీర్లను రెగ్యులర్ ప్రాతిపదికన నియమించాలి.కోవిడ్ సమయంలో మరణించిన మోడల్ స్కూల్ టీచర్ల వారసులకు కారుణ్య నియామకాలు కల్పించాలి.మోడల్ స్కూల్ టీచర్ల సర్వీస్ రూల్స్ వెంటనే విడుదల చేయాలి. పిజిటి లకు జూనియర్ లెక్చరర్ హోదా కల్పించాలి,ఎయిడెడ్ నుండి స్థానిక సంస్థలు మరియు ప్రభుత్వ పాఠశాలల్లో విలీనం అయిన ఉపాధ్యాయులకు పి ఎఫ్ సౌకర్యం కల్పించాలి, ఎయిడెడ్ పాఠశాలల ఖాళీలను భర్తీ చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలి.,మినిమమ్ టైం స్కేల్ ఉపాధ్యాయుల సర్వీసును రెగ్యులరైజ్ చేయాలి.,ప్లస్ టూ పాఠశాలల్లో పిజిటి పోస్టులకు ప్రమోషన్లు ఇవ్వాలి,పాఠశాలలకు రావలసిన అన్ని రకాల గ్రాంట్లు మంజూరు చేయాలి. విద్యుత్ బిల్లులు ప్రభుత్వమే చెల్లించాలి.వేసవి సెలవులలో నాడు-నేడు. ప్లస్ టూ తరగతులు నిర్వహించిన ఉపాధ్యాయులకు సంపాదిత సెలవు మంజూరు చేయాలి.డైట్ కాలేజీల్లో ఉన్న ఖాళీ పోస్టులను అర్హత కలిగిన ఉపాధ్యాయులతో నింపి డైట్ లో చదివే విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు.పైన తెలిపిన సమస్యల పరిష్కారం కొరకు యుటిఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అందుబాటులో లేకపోవడంతో డిఆర్ఓఅందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శివ మోహన్ మరియు రాయచోటి మండల ప్రధాన కార్యదర్శి సి రాజా రమేష్ పాల్గొన్నారు.

## వైకాపా హయంలో కూలిపోయిన ఆర్థిక వ్యవస్థ

రాజమండ్రి,జగన్ పాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ గొప్ప కూలిపోయిందని, రాజధాని నిర్మాణాన్ని వైసీపీ పూర్తిగా విస్మరించిందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి విమర్శించారు. రాజమహేంద్రవరం బిజెపి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి సుమారు 50 వేల కోట్లు లబ్ధి చేకూరుస్తూ కేటాయింపులు చేయడం అద్భుతం అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నేతలు పాల్గొన్నారు.

# నిండు కుండలా శ్రీశైలం..పది గేట్లు ఎత్తి నీటి విడుదల

శ్రీశైలం,ఎగువ ప్రాంతాల నుంచి గంట గంటకు కృష్ణా వరద ప్రవాహం పెరుగుతుండడంతో శ్రీశైలం జలాశయం నిండు కుండలా మారింది. దీంతో మంగళవారం రాత్రి తొమ్మిది గంటల సమయానికి శ్రీశైలం పది గేట్లను పది అడుగుల మేర పైకి ఎత్తి దిగువ సాగర్కు 2,75,700 క్యూసెక్కుల నీటిని అధికారులు విడుదల చేశారు.జూరాల నుంచి 2,81,196 క్యూసెక్కులు, తుంగభద్ర ద్వారా 1,07,246 క్యూసెక్కులతో కలిపి 3,88,442 క్యూసెక్కుల నీరు శ్రీశైలంలోకి వచ్చి చేరుతున్నాయి. జలాశయ గరిష్ట నీటి మట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 883.50 అడుగులకు చేరింది. నీటి నిల్వ సామర్థ్యం 215 టీఎంసీలు కాగా ప్రస్తుతం 207.4103 టీఎంసీలుగా నమోదైంది.తెలంగాణ పరిధిలోని ఎడమ గట్టు భూగర్భ జలవిద్యుత్తు కేంద్రంలో గడిచిన 24 గంటలలో 35,315 క్యూసెక్కుల నీటితో 18.437 మిలియన్ యూనిట్ విద్యుత్తు ఉత్పత్తిని, కుడిగట్టు జల విద్యుత్తు కేంద్రంలో 25,684 క్యూసెక్కుల నీటితో 15.201 మిలియన్ యూనిట్ల విద్యుత్తు ఉత్పత్తిని చేస్తూ దిగువ సాగర్కు 60,999 క్యూసెక్కుల నీటిని అధికారులు విడుదల చేస్తున్నారు.శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి పోతిరెడ్డిపాడుకు 20,917 క్యూసెక్కులు, మహాత్మా గాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్కు 1600 క్యూసెక్కులను విడుదల చేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

# కారు బీభత్సం?ఇద్దరికి గాయాలు

హైదరాబాద్,జూబ్లీహిల్స్ చెక్పోస్టు వద్ద అర్ధరాత్రి ఓ కారు బీభత్సం సృష్టించింది. మద్యం మత్తులో బీటెక్ విద్యార్థి సాకేత్ రెడ్డి తన మిత్రుడితో కలిసి కారును డ్రైవింగ్ చేశాడు. జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్ వైపు నుంచి కృష్ణానగర్ వైపునకు వెళ్లే మార్గంలో కారు అదుపు తప్పింది. కారు ఫుట్ పాత్ పైకి చేరుకుని చెట్లతో పాటు.. అక్కడున్న టెలిఫోన్ స్థంభంపై కెక్కి అమాంతంగా కారు బోల్తాపడింది. ఈ ప్రమాదంలో కారు డ్రైవ్ చేస్తున్న సాకేత్ రెడ్డితో పాటు.. అతని మిత్రుడికి గాయాలయ్యాయి. కారులోపల ఇరుక్కుపోయిన ఇద్దర్నీ స్థానికులు బయటకు వెలికితీశారు. కారు డ్రైవర్ సాకేత్ రెడ్డికు పోలీసులు బ్రీత్ ఎనలైజర్ పరీక్షలు నిర్వహించగా.. మద్యం మోతాదు 146 పాయింట్లుగా నమోదైంది. ప్రమాదంలో గాయపడ్డ ఇద్దర్నీ జూబ్లీహిల్స్ పోలీసులు ఆసుపత్రికి తరలించారు.

# శ్రీవల్లి దేవసేనకు కురగాయాల అలంకారం

అవనిగడ్డ ,ఆషాడ కృత్తిక సందర్భంగా మోపిదేవి లో వేంచేసి ఉన్న శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానం అందంగా ముస్తాబైయింది. ఆషాడ కృత్తిక సందర్భంగా స్వామివారిని అమ్మవార్లను వివిధ రకాల కూరగాయలతో అలంకరించారు. ఆషాడ మాసం కృత్తిక నక్షత్రం స్వామి వారి జన్మ నక్షత్రం సందర్భంగా ఆలయ సహాయ కమిషనర్ చక్రధర్ రావు ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ అర్చకులు. స్వామివారి జన్మనక్షత్రం సందర్భంగా స్వామివారి పుట్టలో పాలు పోసి స్వామివారిని భక్తులు దర్శించుకుని మొక్కుబడులు చెల్లించుకుంటున్నారు.

# సింగరాయకొండలో ఉద్రిక్తత

ఒంగోలు ,ప్రకాశంజిల్లా సింగరాయకొండ మండలం వెంకటేశ్వర కాలనీలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. సింగరాయకొండ పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ గా పని చేస్తున్న బాషాని వెంటనే సస్పెండ్ చేయాలంటూ కాలనీవాసులు రోడ్డుపై బైఠాయించి ఆందోళన నిర్వహించారు. వెంకటేశ్వరకాలనీకి చెందిన సుకన్య అనే మహిళపై మామ మాలకొండయ్య దాడి చేయగా, ఫిర్యాదు చేసేందుకు ఆ మహిళ పిఎస్ కు వెళ్ళింది. అయితే అక్కడ ఏఎస్ఐ గా పనిచేస్తున్న బాషా మహిళ బంధువుల పట్ల దురుసుగా ప్రవర్తించంతో పాటు చేయి చేసుకోవడంతో ఈ ఆందోళన మొదలైంది. అకారణంగా తమను కొట్టిన ఏఎస్ఐ ను వెంటనే సస్పెండ్ చేయాలంటూ మహిళా బంధువులు రోడ్డుపై బైఠాయించి ధర్నా చేపట్టారు. దీంతో భారీ ఎత్తున ట్రాఫిక్ జామ్ అవడంతో ఎస్సై శ్రీరామ్ ఆందోళనకారులు తో మాట్లాడి బాధిత మహిళకు న్యాయం చేస్తామని తరపు బంధువులు అరగంటకు పైగా ట్రాఫిక్ జామ్ అవగా ఎస్సై శ్రీరామ్ జోక్యం చేసుకుని బాధిత మహిళకు తగిన న్యాయం చేయడంతో పాటు ఏఎస్ఐ పై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని తెలపడంతో ఆందోళన సద్దుమణిగింది.

# శుభదిన్ భోజనం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే


కాకినాడ,వ్యాయామంతో పాటు మంచి విద్యను అభ్యసించి, ఉత్తమ పౌరులుగా ఎదగాలని విద్యార్థినీవిద్యార్థులకు కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ పిలుపునిచ్చారు. కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నియోజకవర్గం కరప మండలం పెద్దాపురపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన శుభ దిన్ భోజనం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా సరస్వతి దేవి విగ్రహానికి పూలమాలవేసి అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పంతం నానాజీ మాట్లాడుతూ ఈ హైస్కూల్ అభివృద్ధి కోసం తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని అన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు ఉత్తమ విద్యార్థులగా వెలగాలని కోరారు. అనంతరం పదో తరగతి పరీక్ష ఫలితాలో మంచి ప్రగతిని , ఇటీవల ఐఐఐటీలో సీటు సాధించిన ఆరుగురు విద్యార్థులకు దాతల అందించిన ఆర్థిక సహాయాన్ని అందించారు. అనంతరం విద్యార్థులతో కలిసి డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకాన్ని పరిశీలించి, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ఉపాధ్యాయులతో పాటు మండల జనసేన పార్టీ అధ్యక్షులు బండారు మురళి, జనసేన పార్టీ నాయకులు భోగిరెడ్డి కొండలరావు, గంగాధర్, తెలుగుదేశం పార్టీ నాయకులు గొల్లపల్లి బుజ్జి అధిక సంఖ్యలో జనసేన, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో పేకాట క్లబ్లు తెరిపించేందుకు కృషి చేస్తా...

## అనంతపురం టిడిపి ఎమ్మెల్యే....!

అనంతపురం,అనంతపురం టీడీపీ ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వరప్రసాద్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. అనంతపురమే కాదు రాష్ట్రవ్యాప్తంగా పేకాట క్లబ్ లు తెరిపించే అంశాన్ని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తానన్నారు. ఈ విషయంపై ఇప్పటికే కలెక్టర్ తో మాట్లాడానని తెలిపారు.

# స్వరాజ్యం నా జన్మహక్కు..దాన్ని నేను పొంది తీరుతాను అని గర్జించిన ధీరుడు బాలగంగాధర తిలక్



*-నేడు అయిన వర్ధంతి*

స్వరాజ్యం నా జన్మహక్కు..దాన్ని నేను పొంది తీరుతాను అని స్వాతంత్ర పోరాటంలో గర్జించిన ధీరుడు లోకమాన్య బాలగంగాధరతిలక్. దేశవ్యాప్తంగా సామాన్యప్రజల్ని భారతజాతీయోద్యమంలో పాల్గొనేటట్లు చేయడంలో బాలగంగాధర తిలక్ సఫలీకృతుడయ్యారు. అందుకే ఆయనను భారతదేశంలో బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా రేగిన అశాంతికి మూలకారకుడు గా భావిస్తారు.అతను జాతీయోద్యమాన్ని కొత్తపుంతలు తొక్కించడం తో ఆయనను భారతజాతీయోద్యమ పితగా పేర్కొంటారు.ఇతనికి లోకమాన్య అనే బిరుదు కూడా ఉంది.మహాత్మా గాంధీ అతన్ని "ఆధునిక భారతదేశపు మేకర్" అని పిలిచారు. బాలగంగాధరతిలక్ 1856 జులై 23వ తేదీన మహారాష్ట్ర లోని రత్నగిరిలో జన్మించాడు. తండ్రి గంగాధర్ రామచంద్ర తిలక్ సంస్కృత పండితుడు. తల్లి పార్వతీ బాయి ఆధ్యాత్మిక సంపన్నురాలు, బాల్యం లో తిలక్ చాలా చురుకైన విద్యార్థి. ప్రత్యేకించి గణితశాస్త్రంలో ఆయన విశేష ప్రతిభ కనబరచేవాడు. చిన్నప్పటి నుంచి అన్యాయం ఎక్కడ జరిగినా సహించని గుణమాయనది. నిజాయితీతో బాటు ముక్కుసూటితనం ఆయనకు సహజం. కళాశాలకు వెళ్ళి ఆధునిక విద్యనభ్యసించిన తొలితరం భారతీయ యువకుల్లో ఆయనొకడు. తిలక్ కు పదేళ్ళ వయసున్నప్పుడు ఆయన తండ్రికి రత్నగిరి నుంచి పుణెకు బదిలీ అయింది. ఇది తిలక్ జీవితంలో పెనుమార్పు తీసుకువచ్చింది. పుణె ఆంగ్లోవెర్నాకులర్ పాఠశాలలో చేరి కొందరు ప్రసిద్ధి చెందిన ఉపాధ్యాయుల వద్ద విద్యనభ్యసించాడు. ఐతే పూణెకు వచ్చిన కొంతకాలానికే ఆయన తన తల్లిని, పదహారేళ్ళ వయసులో తన తండ్రిని కోల్పోయాడు.మెట్రిక్యులేషన్ చదువుతున్నప్పుడే సత్యభామ అనే పదేళ్ళ అమ్మాయితో పెళ్ళయింది. మెట్రిక్ పాసయ్యాక దక్కన్ కళాశాలలో చేరాడు. 1877లో తిలక్ గణితశాస్త్రంలో ప్రథమశ్రేణిలో పట్టభద్రుడయ్యాడు. ఆ తర్వాత తనచదువును కొనసాగించి ఎల్.ఎల్.బి. పట్టా కూడా పొందాడు తిలక్. 1890లో కాంగ్రెస్ లో సభ్యుడుగా చేరాడు. కానీ త్వరలోనే తిలక్ కు కాంగ్రెస్ మితవాద రాజకీయాలపై నమ్మకం పోయింది. స్వరాజ్యం కోసం పోరాటమే సరైన మార్గమని నమ్మాడు. అప్పటివరకు కాంగ్రెస్ ప్రతి సంవత్సరం డిసెంబరు చివరివారంలో మూడు రోజులపాటు సమావేశమై బ్రిటిష్ ప్రభుత్వాన్ని, ప్రభుత్వ విధానాలను "ప్రార్థించు, వినతి, నిరసన" చెయ్యడానికే పరిమితమైంది. తిలక్ దాని గురించి చాలా ఘాటైన విమర్శలు చేశాడు. "మీరు సంవత్సరానికొకసారి మూడు రోజులపాటు సమావేశమై కప్పల మాదిరి బెకబెకలాడడం వల్ల ప్రయోజనం లేదు." అని, అన్నాడు. కాంగ్రెస్ సమావేశాలను 3-దే తమాషాగా అభివర్ణించాడు. "స్వరాజ్యం నా జన్మహక్కు. దాన్ని నేను పొంది తీరుతాను." అని గర్జించాడు.""1907లో మహారాష్ట్రలోని సూరత్లో జరిగిన సమావేశంలో కాంగ్రెస్ చీలిపోయింది. మితవాదులు కాంగ్రెస్ పై తమ పట్టును నిలబెట్టుకున్నారు. అతివాదులుగా పిలవబడే తిలక్ మద్దతుదారులు కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చేశారు. తిరిగి 1916లో లక్నోలో జరిగిన సమావేశం లో అంతా ఒకటయారు. అదే సమావేశంలో కాంగ్రెస్ కు, ముస్లిం లీగుకు మధ్య లక్నో ఒప్పందం కుదిరింది. తిలక్ పాశ్చాత్యవిద్యావి ధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిచాడు - అది భారతీయ సాంస్కృతికవార సత్వాన్ని అగౌరవపరచి భారతీయ విద్యార్థులను చిన్నబుచ్చేవిధంగా ఉందని. ప్రజలకు మంచి విద్యను అందించడం ద్వారానే వాళ్ళను మంచి పౌరులుగా మార్చవచ్చనే ఉద్దేశం బాలగంగాధరతిలక్ ది. భారతీయులకు భారతీయ సంస్కృతి గురించి, భారతదేశపు ఔన్నత్యాన్ని గురించి బోధించాలని ఆయన ఆశయం. అందుకే అగార్కర్, విష్ణుశాస్త్రి చిప్లుంకర్ లతో కలిసి దక్కన్ ఎడ్యుకేషనల్ సొసైటీ ని స్థాపించాడు. ఆ తర్వాత తాను నడిపిన పత్రికలు మరాఠా(ఆంగ్ల పత్రిక), కేసరి(మరాఠీ పత్రిక) లలో మొద్దు నిద్రపోతున్న భారతీయులను మేల్కొల్పడానికి పదునైన భాషలో బ్రిటిష్ పాలనలోని వాస్తవ పరిస్థితుల గురించి వివరంగా రాశాడు. బాల్యవివాహాలను నిరసించి వితంతు వివాహాలను స్వాగతించాడు. జాతీయస్ఫూర్తిని రగల్చడానికి వీలున్న ఏ అవకాశాన్నీ ఆయన వదిలిపెట్టలేదు. మొట్టమొదటిసారిగా శివాజీ ఉత్సవాలను, గణపతి ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహించడం ద్వారా ప్రజలను సమీకరించడం, వారిని జాతీయోద్యమం వైపు నడిపించడం తిలక్ మొదలుపెట్టాడు. పత్రికల్లో ప్రజలను రెచ్చగొట్టే రాతలు రాసినందుకు 1897లో తిలక్ కు ఒకటిన్నరేళ్ళు కారాగారశిక్ష పడింది. విడుదల య్యాక స్వదేశీ ఉద్యమాన్ని ప్రారంభించాడు. 1906లో దేశద్రోహం నేరం క్రింద ఆరేళ్ళు ప్రవాసశిక్ష విధించారు. కారాగారంలో ఉన్నప్పుడే గీతారహస్యం అనే పుస్తకం రాశాడు, చరిత్రకారుడు కూడా. ఆర్యులు ఆర్కిటిక్ ప్రాంతం నుంచి వచ్చారని అభిప్రాయం.

# కడప కేడర్ కు భారీ ఆశలు

కడప, జూలై 31 ఐదేళ్ల జగన్ పాలనలో కడప జిల్లాలో టీడీపీ కేడర్ కుదేలైంది. చంద్రబాబు అరెస్టుతో టీడీపీ శ్రేణుల్లో కసి వచ్చింది. చంద్రబాబు రిలీజ్ అయ్యే వరకు కడప జిల్లా వ్యాప్తంగా ప్రధాన కేంద్రాల్లో రోజూ నిరసనలు తెలిపారు. వైసీపీ వారి దాడులను తట్టుకుని పార్టీ కోసం కష్టపడ్డారు. ఇలా కష్టపడ్డ వారంతా ఇప్పుడు నామినేటెడ్ పోస్టులపై ఆశలు పెంచుకున్నారు.కడప జిల్లాలో జిల్లాలో పది అసెంబ్లీ స్థానాలకు గాను టీడీపీ ఏడు చోట్ల గెలుపొందింది. వైసీపీ స్థాపన నుంచి ఆ పార్టీకి కంచుకోటగా మారిన జగన్ సొంత జిల్లాలో టీడీపీ పాగా వేయగలిగింది. మిగిలిన జిల్లా సంగతి ఎలా ఉన్నా జగన్ సొంత జిల్లాలో టీడీపీ ఘన విజయం సాధించడం. ఇక పులివెందులలో కూడా జగన్ మెజార్టీని సమానికి సగం తగ్గించడం మామూలు విషయం కాదంటున్నారు. ఆ విజయం కోసం జిల్లా టీడీపీ నేతలు అహర్నిశలు కృషి చేశారు. కొందరు టికెట్ ఆశించి కష్టపడ్డారు. సమీకరణల నేపథ్యంలో వారికి టికెట్ ఇవ్వకుండా వేరేవారికి ఇచ్చారు. టికెట్ ఆశించి భంగపడ్డవారు కూడా పార్టీ విజయానికి కష్టపడ్డారు.కడపలో టీడీపీ ఇన్చార్జిగా అమీరాబాబు కొనసాగారు. పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఆయన కడప ఎమ్మెల్యే టికెట్ ఆశించారు. అలాగే అలంఖాన్పల్లెకు చెందిన లక్ష్మీరెడ్డి కుటుంబం కూడా టికెట్ ఆశించింది. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 50 డివి జన్లకు గాను ఒకేఒక్క డివిజన్లో టీడీపీ గెలుపొందింది. ఆ ఒక్కటీ అలంఖాన్ పల్లె లక్ష్మిరెడ్డి కుటుంబం వారిదే కావడం గమనార్హం. దీంతో కడప టికెట్ రేసులో లక్ష్మిరెడ్డి కోడలు, 19వ డివిజన్ కార్పొరేట్ ఉమాదేవి పేరు బలంగా వినిపించింది.అనూహ్యంగా టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు ఆర్ శ్రీనివాసరెడ్డి సతీమణి మాధవి తెరపైకి వచ్చారు. లక్ష్మి రెడ్డి, కోడలు ఉమాదేవి టికెట్ కోసం అప్పట్లో లోకేశ్ ను కూడా కలిశారు. న్యాయం చేస్తామంటూ అప్పట్లో లోకేశ్, చంద్రబాబు వారికి హామీ ఇచ్చారంటారు. అమీరాబాబు కూడా కడపలో టీడీపీ జెండా పాతడానికి తనవంతు కృషి చేశారు. అలా పార్టీ కోసం కష్టపడిన వారంతా వైసీపీ దాడులకు ఎదురొడ్డి నిలిచి తమ ఆస్తులు కూడా పోగొట్టుకున్నట్లు చెబుతారు. ఇప్పుడు టీడీపీ ప్రభుత్వం రావడంతో ఎలా గైనా న్యాయం చేస్తారని వారంతా నమ్మకంతో కనిపిస్తున్నారు.టీడీపీ ఆవిర్భావం నుంచి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి పార్టీలో ఉన్నారు. టీడీపీ నిర్వహించే మహానాడు, ఎన్టీఆర్ జయంతి, వర్ధంతి వేడుకలతో పాటు పార్టీ కార్యక్రమాల్లో ఆయన చురుగ్గా పాల్గొంటూ ఉంటారు. జగన్ జిల్లాలో ఎన్ని ప్రతిబంధకాలు ఎదురైనా పార్టీ మారకుండా టీడీపీనే అంటిపెట్టుకుని ఉన్నారు. ప్రస్తుతం ఆయన నామినేటెడ్ పదవిపై ఆశ పెట్టుకుని ఉన్నారు. వారితో పాటు నగర అధ్యక్షుడు శివకొండారెడ్డి సైతం పదవి ఆశిస్తున్నారు. ఎన్నికల్లో ఆయన ఏరియాలో అన్ని పోలింగ్ బూతుల్లో టీడీపీకి అధిక్యత వచ్చింది. దీంతో. తనకు ఏదో ఒక పదవి వస్తుందని ఆయన నమ్ముతున్నారట.మరో వైపు బలిజ కోటాలో తనకు ఏదైనా పదవి వస్తుందని హరిప్రసాద్ అనే నాయకుడు భావిస్తున్నారంటారట. ఇంకా పలువురు ఆశ పడుతున్నారట. బద్వేలులో కూటమి అభ్యర్థిగా బీజేపీ పోటీ చేసి ఓడింది. ఇప్పుడు అక్కడ పదవుల పంపిణీ చాలా కీలకంగా మారిందంటున్నారు. గతంలో వైసీపీలో ఉన్న నేతలే ఇప్పుడు మళ్లీ కూటమి పార్టీల్లో దీంతో మొదటి నుంచి పార్టీని అంటిపెట్టుకుని ఉన్న తమకు అన్యాయం జరుగుతుందేమో అని టీడీపీ నేతలు ఆందోళన చెందుతున్నారట. ఇక మైదుకూరులో పుట్టా సుధాకర్ యాదవ్ గెలుపుకోసం కుటమి శ్రేణులు కష్టపడ్డాయి. ఇప్పుడు పదవులపై మూడు పార్టీల్లో చాలా మంది నేతలు ఆశలు పెట్టుకున్నారు.ప్రొద్దుటూరులో ప్రస్తుత ఎమ్మెల్యే వరదరాజులరెడ్డితో పాటు మాజీ ఇన్చార్జి ప్రవీణ్ కుమార్రెడ్డి, మాజీ ఎమ్మెల్యే లింగారెడ్డి మరో టీడీపీ నేత సురేశ్నాయుడు టికెట్ ఆశించారు. వైసీపీ తప్పుడు కేసులు నమోదు చేయడంతో అప్పట్లో ప్రవీణ్ కుమార్రెడ్డి రెండుసార్లు జైలుకు వెళ్లి వచ్చారు. ఇక్కడ నామినేటెడ్ పదవుల సీజన్ మొదలవ్వడంతో ప్రవీణ్ కుమార్రెడ్డి, లింగారెడ్డి, సురేష్ నాయుడు, మాజీ ఎమ్మెల్సీ పుల్లయ్య, ముక్తియార్ పాటు మరికొందరు పదవులపై ఆశలు పెట్టుకున్నారు. ఇక జమ్మలమడుగులో బీజేపీ నుంచి ఆదినారాయణరెడ్డి గెలుపొంచారు.

పదవుల పంపిణీలో టీడీపీ ఎమ్మెల్యేలు ఉన్న చోట ఆ పార్టీకి 60 శాతం, జనసేనకు 30 శాతం, 10 శాతం బీజేపీకి ఇచ్చేలా రాష్ట్రస్థాయిలో నిర్ణయం జరిగిందంటున్నారు. జనసేన ఎమ్మెల్యే ఉన్న చోట ఆపార్టీకి 60 శాతం, టీడీపీకి 30, బీజేపీ 10 శాతం, బీజేపీ ఉన్న చోట ఆ పార్టీకి 50, మిగతా 50 శాతం పదవులు టీడీపీ, జనసేనలు పంచుకోనున్నాయి. సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు సమష్టిగా కష్టపడ్డాయి.ఆ క్రమంలో జమ్మలమడుగులో 50 శాతం పదవులు బీజేపీకి పోతే మిగతావిటీడీపీ, జనసేన పంచుకోనున్నాయి. ఇక్కడ టీడీపీ ఇన్చార్జి భూపేష్ రెడ్డి, ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి తమ వర్గీయులకు పదవులు ఇప్పించుకోవడానికి కసరత్తు చేస్తున్నారు. భూపేష్రెడ్డి స్వయంగా ఆదినారాయణరెడ్డి సోదరుడి కుమారుడే అవ్వడంతో పదవుల పంపకాలు సజావుగా సాయిపోయే పరిస్థితి కనిపిస్తుంది. కమలాపురంలో పుత్తా చైతన్యరెడ్డి, పులివెంచులలో ఎమ్మెల్సీ రామగోపాల్రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి నేతృత్వంలో పదవుల పంపిణీ జరగనుందట.ఈ సారి ఎమ్మెల్యేలు, స్థానిక నేతల సిఫార్సులు లేకుండా కష్టపడ్డ వారిని గుర్తించి పదవులు ఇచ్చే దిశగా పార్టీల పెద్దలు అభిప్రాయసేకరణ చేస్తున్నారంట. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని అవి ఎప్పుడు జరిగినా వైసీపీని అడ్రస్ లేకుండా చేయాల్న పట్టుదలతో చంద్రబాబు, పవన్కళ్యాణ్ ఉన్నారంట. అందుకే ఈ సారి రికమండేషన్స్ పట్టించుకోకుండా నిజంగా పార్టీ కోసం కష్టపడ్డ హార్డ్కోర్ కేడర్కి పదవుల్లో ప్రయారిటీ ఉంటుందంటున్నారు.

# అన్నీ వేళ్లు పెద్దిరెడ్డి వైపే చూపు

తిరుపతి, జూలై 31, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చుట్టూ వల బిగుస్తుంది. త్వరలోనే ఆయనను అరెస్ట్ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. కొత్త ప్రభుత్వం ప్రధాన లక్ష్యం పెద్దిరెడ్డి రామచ౦ంద్రారెడ్డి మాత్రమే. ఆయనపై కేసులు నమోదయ్యే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ప్రధాన శత్రువు జగన్ అయినప్పటికీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాత్రం పొలిటికల్ గేమ్ లో తొలి వికెట్ తీసి బాధ రుచి చూపించాలన్న ఉద్దేశ్యంతో పాలకపక్షం ఉన్నట్లు కనిపిస్తుంది. అందుకు అనేక అవకాశాలు కూడా కలసి వస్తునా ్నయి. పెద్దిరెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోలిగితే మిగిలిన వైసీపీ నేతల నోళ్లు ఆటోమేటిక్ గా మూతపడిపోతాయన్న ఆలోచనలో పాలకపక్షంలో స్పష్టంగా కనిపి స్తుంది.గత ప్రభుత్వ హయాంలో... గత ప్రభుత్వ హయాంలో అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, దూళిపాళ్ల రవీంద్ర, బీసీ జనార్ధన్ రెడ్డి ఇలా ఒక్కరేమిటి.. నోరున్న నేతలందరినీ వివిధ కేసుల్లో ఇరికించారన్న ఆరోపణలు వినిపించాయి. వారిపై తప్పుడు కేసులు పెట్టి జైళ్లలో మగ్గిపోయేలా చేశారని టీడీపీ నేతలు పదే పదే ఆరోపిం చేవారు. అప్పట్లో అదే టీడీపీకి ప్రధాన ప్రచారంగా మారింది. సీనియర్ నేతలను లోపల వేస్తే మిగిలిన నేతలు దారిలోకి వస్తారన్న ఏకైక లక్ష్యంతోనే నాటి వైఎస్ జగన్ ప్రభుత్వం తమ లీడర్లపై అక్రమ కేసులను బనాయించి జైలు పాలు చేసిందన్న ఆరోపణలు చేశారు. చివరకు న్యాయస్థానాన్ని ఆశ్రయించి బెయిల్ పై బయటకు వచ్చారు. చివరకు పార్టీ అధినేత చంద్ర బాబు నాయుడును కూడా వదలలేదు. ఆయనపై స్కిల్ డెవలెప్మెంట్ కేసు నమోదు చేసి రాజమండ్రి జైలులో 52 రోజులు ఉంచి విషయాన్ని గుర్తు చేస్తున్నారు.

# గూగుల్ సెర్చ్ లో డొక్కా సీతమ్మ...

కాకినాడ, జూలై 31, క్కా సీతమ్మ.. ప్రస్తుతం ఈ పేరు మార్మోగుతోంది. కూటమి ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకానికి డొక్కా సీతమ్మ పేరు పెట్టింది.దీంతో డొక్కా సీతమ్మ గురించి బలమైన చర్చ ప్రారంభమైంది.ఆమె ఎవరు? స్వాతంత్ర సమరయోధురాలా? దేశ నాయకురాలా? అంటూ అందరిలో అనుమానం ప్రారంభమైంది. ఆమె గురించి కొంతమందికి మాత్రమే తెలుసు. ఎన్నికల ప్రచారంలో భాగంగా డొక్కా సీతమ్మ గురించి పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆమె పేరిట క్యాంటీన్లను తెరుస్తామని ప్రకటించారు. అయినా సరే డొక్కా సీతమ్మ గురించి ఎక్కువమందికి తెలియదు. తాజాగా ప్రభుత్వం ఆమె పేరును గౌరవిస్తూ పథకానికి పెట్టిన వేళ.. ఆమె గురించి ఒకసారి సమగ్రంగా తెలుసుకుందాం. తూర్పుగోదావరి జిల్లా మండపేటలో1841లో డొక్కా సీతమ్మ జన్మించారు. చిన్నతనంలోనే తల్లి నరసమ్మ చనిపోయారు. ఇంటి పనులు చక్కదిద్దడం, అతిధులకు, చుట్టాలకు మంచి ఆతిధ్యం ఇవ్వడం, ఆప్యాయతతో గౌరవించడం ప్రాథమిక స్థాయి నుంచి అలవర్చుకున్నారు. అందుకే ఆమె తండ్రి భవాని శంకరాన్ని అంతా బువ్వన్నగా పిలుచుకుంటారు. సీతమ్మకు యుక్త వయసు రాగానే లంకల గన్నవరం గ్రామానికి చెందిన వేద పండితులు డొక్కా జోగన్నతో వివాహం జరిగింది. ఆకలి అన్నవారికి అన్నం పెట్టే అవకాశం ఇస్తేనే తాను వివాహం చేసుకుంటానని సీతమ్మ అప్పట్లో కండిషన్ పెట్టినట్లు తెలుస్తోంది. అందుకు జోగన్న అంగీకరించి సీతమ్మను వివాహం చేసుకున్నారు. సుమారు నాలుగు దశాబ్దాల పాటు సీతమ్మ తన సేవా ప్రస్థానాన్ని కొనసాగించారు. పేదల ఇళ్లలో పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాలకు సైతం సాయం అందించేవారు ఆమె. రోజు వందలాది మంది బాటసారులు, పేదలకు ఆమె ఉచితంగా భోజనాలు పెట్టేవారు. ప్రకృతి విపత్తుల సమయంలో నిరాశ్రయులకు కడుపు నింపేవారు. అలా ప్రాచుర్యం పొందారు డొక్కా సీతమ్మ. గోదావరి జిల్లాల అన్నపూర్ణగా ఎక్కువమంది ఆమెను అభివర్ణించేవారు.గోదావరి జిల్లాలో డొక్కా సీతమ్మ పేరు సుపరిచితం. ఆమె ఎంతగానో ప్రాచుర్యం పొందారు. ఆమెను గోదావరి ప్రజలు కీర్తించేవారు. 60 సంవత్సరాల క్రితమే నిడదవోలు లో స్వాతంత్ర్య సమరయోధుడు చింతలపాటి మూర్తి రాజు డొక్కా సీతమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఆ గ్రామంలో ధర్మ సంస్థల తరపున ఏర్పాటు అయిన పాఠశాలకు డొక్కా సీతమ్మ ఓరియంటల్ పురపాలక ఉన్నత పాఠశాల గా నామకరణం చేశారు. ఆరు నుంచి పదో తరగతి వరకు వేలాదిమంది విద్యార్థులు అక్కడ విద్యాబుద్ధులు నేర్చుకున్నారు. గోదావరి జిల్లాలకు చెందిన స్వతంత్ర సమరయోధులకు, సీనియర్ నేతలకు డొక్కా సీతమ్మ చరిత్ర తెలుసు. ఆమె ఔన్నత్యం తెలుసు.అయితే ఈ తరం వారికి తెలిసేలా చేసింది మాత్రం పవన్ కళ్యాణ్. ఎన్నికలకు ముందు డొక్కా సీతమ్మ పేరుతో క్యాంటీన్లు తెస్తామని పవన్ ప్రకటించారు. అప్పట్లోనే ఆమె పేరు చర్చనీయాంశంగా మారింది. అందరూ దేశ నాయకురాలిగా భావించారు. కానీ ఆమె పేదల కడుపు నింపిన అన్నపూర్ణగా తెలిసింది కొంతమందికే. తాజాగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకానికి డొక్కా సీతమ్మ పేరు పెట్టడం.. మరోసారి వార్తల్లో నిలిచారు ఆమె. దీంతో ఎక్కువ మంది గూగుల్ లో సెర్చ్ చేయడం ప్రారంభించారు. ఆమె పేరును వెతికే ప్రయత్నం చేశారు.ఇటీవల నారా లోకేష్ విద్యా శాఖకు సంబంధించి సంక్షేమ పథకాల పేర్లు మార్చారు. దేశ నాయకులతో పాటు మహనీయుల పేర్లను జత చేశారు. ఇప్పటివరకు రాజకీయ పార్టీల నేతలు, పార్టీ అధినేతల పేర్లతో పథకాలు నడిచాయి. కానీ పవన్ పుణ్యమా అని పేర్లు మార్పు చేసుకున్నాయి. ప్రభుత్వ పథకాలకు రాజకీయ నేతల పేర్లు పెట్టడం తనకు నచ్చదని పవన్ పలు సందర్భాల్లో చెప్పుకొచ్చారు. ఎన్నికల ముందు పవన్ డొక్కా సీతమ్మ పేరును ప్రతిపాదించారు. అయితే ఇప్పటికే అన్న క్యాంటీన్లు ఉండడంతో.. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కడుపు నింపే పథకానికి ఆమె పేరు పెట్టడం విశేషం.



# దుమ్మురేపుతున్న జనసేన...

విజయవాడ, జూలై 31, ఏపీ పొలిటికల్ హిస్టరీలో జనసేనది ప్రత్యేక స్థానం. మొన్నటి వరకు ఫెయిల్యూర్ పార్టీ. కానీ ఈ ఎన్నికల్లో సంపూర్ణ విజయం సాధించడంతో జనసేన పేరు దేశవ్యాప్తంగా మార్మోగిపోయింది. తన పార్టీ అభ్యర్థులు గెలవడమే కాదు.. ఏపీలో ఎన్డీఏ కూటమి గెలుపునకు కూడా పవన్ కళ్యాణ్ కారణమని నేషనల్ మీడియాలో ప్రత్యేక కథనాలు వచ్చాయి. ప్రధాని మోదీ అయితే పవన్ కాదు.. తుఫాన్ అంటూ వ్యాఖ్యానించారు. పవన్ కళ్యాణ్ స్టామినాను జాతీయస్థాయిలో పెంచారు. 2014 ఎన్నికల నాటికి ఆవిర్భవించింది జనసేన. కానీ ఆ ఎన్నికల్లో పోటీ చేయలేదు. రాష్ట్రంలో టిడిపికి, కేంద్రంలో బిజెపికి మద్దతు తెలిపారు పవన్. రెండు చోట్ల మద్దతిచ్చిన వారే గెలిచారు. 2019 ఎన్నికల్లో ప్రత్యేక పరిస్థితుల్లో ఎవరికి వారే ఒంటరిగా పోటీ చేశారు. జనసేన ఒకచోట మాత్రమే గెలిచింది. రెండు చోట్ల పోటీ చేసిన పవన్ ఓడిపోయారు. దీంతో జనసేన అంటేనే ఒక రకమైన ప్రచారం ప్రారంభమైంది. అదొక పార్టీయేనా అని ఎగతాళి చేసిన వారు సైతం ఉన్నారు. ముఖ్యంగా వైసీపీ నేతలు జనసేన విషయంలో హేళనగా మాట్లాడేవారు.కానీ ఈ ఎన్నికల్లో అద్భుత విజయాన్ని సొంతం చేసుకుంది జనసేన. పొత్తులో భాగంగా 21చోట్ల పోటీ చేసి విజయం సాధించింది. శత శాతం విజయాన్ని నమోదు చేసుకుంది. అయితే క్షేత్రస్థాయిలో జనసేనకు ఉండే అభిమానులు సంఘటితం కావడం వల్లే ఈ అద్భుత విజయం సాధ్యమైంది. ఇప్పుడు మరో రికార్డుకు దగ్గరగా ఉంది జనసేన. పది లక్షల సభ్యత్వ నమోదు దాటడం విశేషం.పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడం పై నాయకత్వం దృష్టి పెట్టింది. అందులో భాగంగా ఈ నెల 18 నుంచి సభ్యత్వ నమోదు ప్రారంభించారు. అయితే వారం రోజుల వ్యవధిలోనే 10 లక్షల సభ్యత్వాలు నమోదు కావడం విశేషం. అందుకే ఈ సభ్యత్వ నమోదు గడువును పెంచింది జనసేన. మరో వారం రోజులపాటు సభ్యత్వ నమోదు చేసుకోవచ్చని సూచించింది. ఈ మేరకు పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ ఈ విషయాన్ని వెల్లడించారు.ప్రతి నియోజకవర్గంలో 5000 మంది క్రియాశీల సభ్యత్వం తీసుకునేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.జనసేన విజయం సాధించిన నేపథ్యంలో ఈ ఏడాది సభ్యత్వ నమోదు సంఖ్య పెరగడం విశేషం. రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాలతో పాటు తెలంగాణలో కూడా సభ్యత్వాలు జరుగుతున్నాయి. అయితే సభ్యత్వ నమోదు కార్యక్రమానికి సంబంధించి వర్షాలు అడ్డంకిగా నిలిచాయి.

# పింఛన్ల పంపిణీ పై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు.

ఎంపీడీఓ. శ్రీనివాసులు..



దొర్నిపాడు,జూలై:31, శ్రీ ప్రస్థానం న్యూస్:- ఎన్ టిఆర్ భరోసా పించన్ పథకం కింద వివిధ కేటగిరీల కు చెందిన లబ్ధిదారులకు ఆగస్టు 1 వ తేది 100 శాతం పింఛన్ల ను పంపిణీ చేయాలనీ ఎంపీడీఓ.శ్రీనివాసులు సచివాలయం సిబ్బందికి ఆదేశించారు.. బుదవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎన్ టి ఆర్ భరోసా సామజిక పింఛన్ల కార్యక్రమాన్ని ఆగస్టు 1 వ తేదిన పూర్తి చేయాలనీ రాష్ట్ర ప్రభుత్వం అదేశించిదన్నారు. అందుకు అనుగుణంగా జూలై 31 వ తేది సంబంధిత బ్యాంకు లనుండి పింఛన్ మొత్తాన్ని డ్రా చేసుకొని సిద్దం చేసుకోవాలనీ ఎంపీడీఓ.సిబ్బందికి సూచించారు.. ఆగస్టు ఒకటో తేదీ క్షేత్ర స్థాయిలో ఉండి ఉదయం 6.00 గంటల కే పింఛన్ మొత్తాన్ని లబ్దిదారులకు పంపిణీ చేయాలన్నారు.. ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యం చేసిన కూడా సంబంధిత సిబ్బంది పై ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకొంటామన్నారు.. పింఛన్ల పంపిణీ కి సంబందించి బయోమెట్రిక్ డివైస్ లో ఏమైనా సమస్యలు ఎదురయిన యెడల తమ దృష్టికి తీసుకొని వస్తే వెంటనే జిల్లా కేంద్రానికి తెలియజేసి సమస్యను పరిష్కరించే లా చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు..

# తెలుగు గంగ కాలువ తూములకు మరమ్మతులు.



నంద్యాల/రుద్రవరం-శ్రీ ప్రస్థానం:-మండల పరిధిలోని తెలుగంగ ప్రధాన కాలువపై ఉన్న ఉప ప్రధాన కాలువల తూములకు ఆ శాఖ అధికారులు బుధవారం మరమ్మత్తు పనులు చేపట్టారు. ఇందులో భాగంగానే రుద్రవరానికి సమీపాన గండ్లేరు రిజర్వాయర్ కు దగ్గరలో ఉన్న 23, 24 బ్లాక్ ల తూములకు మరమ్మత్తు పనులు చేపట్టారు. ఈ విషయంపై ఏఈ రాంప్రసాద్ మాట్లాడుతూ గత రబీ సీజన్ లో రిజర్వాయర్ లోని నీటిని తరలించుకునేందుకై కొందరు రైతులు 23, 24 బ్లాక్ తూముల సెట్టర్లను ధ్వంసం చేశారు. ప్రస్తుతం వెలుగోడు బ్యాలెన్స్ రిజర్వాయర్ నుంచి తెలుగుగంగ కాలువకు సాగు నీరు విడుదల చేస్తుండడంతో ఆ తూముల నుంచి నీరు వృధా కాకుండా ఉండుటకై మరమ్మత్తు పనులు చేయించాలని ఉన్నతాధికారులు ఆదేశించారన్నారు. వారి ఆదేశాల మేరకు తూముల మరమ్మత్తు పనులు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు.

# అధికారులను వారి వారి గమ్య స్థానాలకు సురక్షితంగా తీసుకెళ్లే వారే డ్రైవర్లు

శ్రీ ప్రస్థానం - నంద్యాల కలెక్టరేట్, జులై 31 :- అధికారులను వారి వారి గమ్య స్థానాలకు సురక్షితంగా తీసుకెళ్లే వారే డ్రైవర్లు అని డ్రైవర్స్ అసోసియేషన్ కర్నూలు జిల్లా అధ్యక్షులు వై నాగేశ్వరరావు, నంద్యాల జిల్లా అధ్యక్షులు యం. అబ్దుల్ ఖాదర్ అన్నారు.బుధవారం వ్యవసాయ శాఖ,జాయింట్ డైరెక్టర్ నంద్యాలలో ప్రభుత్వ వాహన డ్రైవర్ గా పనిచేసిన బెస్త రాముడు పదవీ విరమణ పొందిన సందర్భంగా, డ్రైవర్స్ అసోసియేషన్ కర్నూలు జిల్లా అధ్యక్షులు వై. నాగేశ్వరరావు, నంద్యాల జిల్లా అధ్యక్షులు యం. అబ్దుల్ ఖాదర్, ఉపాధ్యక్షులు శ్రీను, కార్యదర్శి పోల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు కృపాకర్, మాజీ అధ్యక్షులు మోహన్, జాయింట్ సెక్రెటరీ తిరుమల రావు మరియు అసోసియేషన్ సభ్యులు సామేలు, త్రినాథ్, సుబ్బారెడ్డి, అహమ్మద్ హుస్సేన్, వెంకోబ మొదలగువారు పదవీ విరమణ పొందిన బెస్త రాముడు దంపతులను ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం సెంటనరీ హాలు ప్రాంగణంలో పూలమాలలతో శాలువాలు కప్పి ఘనంగా సత్కరించి, సన్మానించి వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధికారులు, బంధువులు పాల్గొన్నారు.



# జిల్లాలోని ప్రతి గ్రామంలో, పట్టణాల్లో కచ్చితంగా ఉదయం 6 గంటలకే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ల పంపిణీ ప్రక్రియ మొదలవ్వాలి

**తొలిరోజు 99 శాతం పెన్షన్ పంపిణీ తప్పనిసరిగా చేయాలి**
**1, 2 తేదీల్లో రెండు రోజులు మాత్రమే పెన్షన్ పంపిణీ ఉంటుంది**
**పింఛన్ పంపిణీ చేసే సిబ్బంది పింఛనుదారులకు ముందుగానే సమాచారం అందించండి**
**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

కర్నూలు, జూలై 31:-జిల్లాలోని ప్రతి గ్రామంలోనూ, పట్టణాల్లో కచ్చితంగా ఉదయం 6 గంటలకే పెన్షన్ పంపిణీ ప్రక్రియ మొదలు కావాలని, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం తొలిరోజు 99 శాతం పెన్షన్ లను పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా స్పెషల్ ఆఫీసర్ లను, ఎంపిడిఓ లను,మునిసిపల్ కమిషనర్ లను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ నుండి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీపై సంబంధిత జిల్లా అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల స్పెషల్ ఆఫీసర్లు, ఎంపిడిఓ లను,మునిసిపల్ కమిషనర్లతో మండలాలు,మునిసిపాలిటీ ల వారీగా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత నెలలో కొన్ని మండలాలలో ఉదయం 11, 12 గంటలకు కూడా పెన్షన్ పంపిణీ ప్రక్రియ ప్రారంభించలేదని, ఈసారి ఆ విధంగా జరిగినట్లయితే సంబంధిత మండలాల ఎంపీడీవోలు, మండల స్పెషల్ అధికారులు బాధ్యత వహించాలని అధికారులకు స్పష్టం చేశారు.. గ్రామాల వారీగా పెన్షన్ పంపిణీ చేసే అధికారులను ఈరోజు పిలిపించుకొని ప్రతి గ్రామంలో ఉదయం 6 గంటలకే పెన్షన్ పంపిణీ ప్రక్రియ మొదలు పెట్టి, 99 శాతం పూర్తి చేయాలని చెప్పాలన్నారు..1, 2 తేదీల్లో రెండు రోజులు మాత్రమే పెన్షన్ పంపిణీ ఉంటుందని, తర్వాత పెన్షన్ పంపిణీ చేసేందుకు యాప్ పని చేయదు అనే విషయాన్ని పెన్షన్ దారులకు తెలిసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కు సంబంధించి అవసరమైన నగదును బ్యాంకుల నుంచి ఈరోజు సాయంత్రం లోపు విత్ డ్రా చేసుకొని పంపిణీకి సిద్ధంగా ఉంచుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. నగదును విత్ డ్రా చేసుకోవడంలో ఏమైనా సమస్యలు తలెత్తితే తన దృష్టికి తీసుకొని రావాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు..ఆర్డీవోలు, సబ్ కలెక్టర్ ఈ అంశంపై తమ డివిజన్ లోని ఎంపీడీవోలు, స్పెషల్ ఆఫీసర్లతో మాట్లాడి పర్యవేక్షణ చేయాలన్నారు.. బయోమెట్రిక్ డివైస్ లు ఎక్కడైనా తక్కువగా ఉంటే మున్సిపల్ కమిషనర్ లతో మాట్లాడి బయోమెట్రిక్ డివైస్ లను అడ్జస్ట్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..పింఛన్ పంపిణీ అధికారులు తమ పరిధిలో మ్యాపింగ్ చేసిన పెన్షన్ దారులకు ముందుగానే సమాచారం అందచేసి, వారిని అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని, ఆ విధంగా చేయడం ద్వారా తొలిరోజే 100 శాతం పురోగతి సాధించేందుకు వీలవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. మండలాల్లో పెన్షన్లు ఎన్ని ఉన్నాయి, ఒక్కొక్కరికి గరిష్టంగా ఎన్ని పెన్షన్ లను మ్యాపింగ్ చేశారు, గత నెలలో ఆలస్యంగా పెన్షన్ పంపిణీ ప్రక్రియ ప్రారంభించిన మండలాలు ఈసారి సమయానికి పెన్షన్ పంపిణీ ప్రక్రియ ప్రారంభించే విధంగా ఎలాంటి చర్యలు తీసుకుంటారనే విషయాన్ని సంబంధిత మండలాల ఎంపిడిఓ లను, మండల స్పెషల్ అధికారులను,మునిసిపల్ కమిషనర్ లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు..కోసిగి, హోళగుంద, మంత్రాలయం, కౌతాళం, పెద్దకడబూరు, హాలహర్వి తదితర మండలాల్లో ఒక్కొక్కరికి 50 మంది కంటే ఎక్కువ కేటాయించడంతో పింఛను పంపిణీ చేసే అధికారుల పరిధిలో 50 మంది నుండి గరిష్టంగా 60 మంది వరకు పెన్షన్ పంపిణీ చేసే విధంగా మ్యాపింగ్ చేసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.పంపిణీ చేయని పెన్షన్ లకు ఎందుకు ఇవ్వలేదో కారణాలను తెల్పాలని,.ఆ మొత్తాన్ని 2,3 రోజుల్లో రెమిటెన్స్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, డిఆర్డిఎ పిడి సలీం బాషా, ఎల్డిఎం రామచంద్ర రావు, తదితరులు పాల్గొన్నారు..

# కరువు జిల్లా విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని అప్లై చేసుకున్న ప్రతి విద్యార్థికి కేజీబీవీలో సీటు కల్పించాలి




**కేజీబీవీ లో మౌలిక వసతులు కల్పించాలి**
**కేజీబీవీ లో ఖాళీగా ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలి**
**నాడు నేడు పనుల కింద కేజీబీవీ పాఠశాలలో ఆగిన పనులు వెంటనే పూర్తి చేయాలి**
**పి డి ఎస్ యు జిల్లా నాయకుడు దుర్గ ప్రసాద్ నాయక్**

కర్నూలుజులై 31:ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి డి ఎస్ యు కేజీబీవీ విద్యాసంస్థలలో అప్లై చేసుకున్న ప్రతి విద్యార్థికి సీటు కల్పించాలని ఖాళీగా ఉన్న బోధన పోస్టులు భర్తీ చేయాలని పి డి ఎస్ యు ఆధ్వర్యంలో బుధవారం . స్థానిక జూనియర్ కళాశాల లో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా తాలూకా అధ్యక్షులు దుర్గ ప్రసాద్ నాయక్ మాట్లాడుతూ కరువు జిల్లా గా ఉన్న కర్నూల్ జిల్లా విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని అప్లై చేసుకున్న ప్రతి విద్యార్థికి కేజీబీవీలో సీట్ల సంఖ్య పెంచి సీట్లు కల్పించాలని. ఈ జిల్లాలో పేద మధ్య తరగతి బడుగు బలహీన కు చెందినటువంటి విద్యార్థులు తల్లితండ్రులు ఇతర రాష్ట్రాలకు వలసలకు వెళ్లి చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు తమ పిల్లలను కేజీబీవీ పాఠశాలల ఉంటే మంచి విద్య మరియు భద్రత ఉంటుందనే ఉద్దేశంతో చాలామంది తల్లితండ్రులు కేజీబీవీ పాఠశాలకు అప్లై చేసుకోవడం జరుగుతా ఉంది. విద్యార్థుల తల్లిదండ్రుల కష్టాలను దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక విద్యార్థికి సీట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.. రాష్ట్ర ప్రభుత్వం కేజీబీవీ కు సంబంధించి తరగతి గదులు సెక్షన్లు పెంచాలని కోరారు. ఖాళీగా ఉన్న బోధన బోధ నేతల పోస్టులు తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కేజీబీవీ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి ప్రతి కేజీబివి పాఠశాలకు ప్రహరీ గోడ నిర్వహించాలి, టాయిలెట్స్ బాత్రూమ్స్ ఏర్పాటు చేయాలి. నాడు నేడు పనుల కింద ఉన్న కేజీబీవీ స్కూళ్లలో పనులను తక్షణమే పూర్తి చేయాలి. గతంలో ఇప్పటికే అధికారులకు చాలాసార్లు విద్యార్థుల సమస్యలు తెలియజేసిన సీట్లు పెంచలేదని ఇప్పటికైనా నూతన ప్రభుత్వం విద్యార్థి సమస్యలను దృష్టిలో పెట్టుకొని సీట్లు పెంచాలని కోరారు.. కేజీబీవీ లో ఎస్ ఓ లు స్థానికంగా అక్కడే ఉండాలని పేర్కొన్నారు చాలా పాఠశాలలో ఎస్వోలు స్థానికంగా ఉండకుండా ఉదయం సాయంత్రం కేవలం అటెండెన్స్ లు వేసుకోవడానికి మాత్రమే వస్తూ అక్కడ పనిచేసే వారిని కేజీబీవీ పాఠశాలను చూసుకోవాలని తెలియజేస్తున్నారు. అలాంటి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఎస్ఓలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్ గారు తక్షణమే స్పందించి జిల్లాలో అప్లై చేసుకున్న ప్రతి విద్యార్థికి సీటు కల్పించి ఖాళీగా ఉన్న బోధన బోధన పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మధు హనుమేష్ వెంకటేష్ స్వామి నరసింహులు తదితరులు పాల్గొన్నారు

# వంద రోజుల్లో స్నేహపూర్వక పారిశ్రామిక విధానం

**రాష్ట్ర పారిశ్రామిక, వాణిజ్య & ఆహార శుద్ధి శాఖ మంత్రి టి.జి.భరత్**

అమరావతి, జూలై 31 : రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు అవసరమైన పెట్టుబడులను పెద్ద ఎత్తున ఆకర్షించి తద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో రానున్న వంద రోజుల్లో స్నేహపూర్వక పారిశ్రామిక విధానాన్ని రూపొందించనున్నట్లు రాష్ట్ర పారిశ్రామిక, వాణిజ్య మరియు ఆహార శుద్ధి శాఖ మంత్రి టి.జి.భరత్ తెలిపారు. బుధవారం రాష్ట్ర సచివాలయం నాల్గో బ్లాక్ పబ్లిసిటీ సెల్ లో పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ నేటి ఉదయం రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు పరిశ్రమల శాఖ అధికారులతో సుదీర&ఘంగా చర్చించి రాష్ట్రంలో నూతన పరిశ్రమల ఏర్పాటుకు తీసుకురావాల్సిన నూతన పాలసీలపై పలు ఆదేశాలు జారీచేసినట్లు తెలిపారు. గత పదేళ్ల కాలంలో పెట్టుబడుల కోసం వివిధ సందర్భాల్లో చేసుకున్న ఒప్పందాలు, వాటి ప్రస్తుత పరిస్థితిపై అధికారులతో ముఖ్యమంత్రి చర్చించారన్నారు. వచ్చే 100 రోజుల్లో దేశంలోనే ఉత్తమమైన నూతన ఇండస్ట్రియల్ పాలసీ, ఎంఎస్ఎంఇ పాలసీ, ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ మరియు ఇండస్ట్రియల్ క్లస్టర్ పాలసీలను తీసుకు రావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారన్నారు. వీటికి సంబందించి డ్రాఫ్టు పాలసీలను రానున్న 15 రోజుల్లో రూపొందించి, ఆ డ్రాఫ్టు పాలసీలపై స్టేక్ హోల్డర్లు అందరితో పూర్తి స్థాయిలో చర్చించి దేశంలోనే ఉత్తమైన పాలసీలను రూపొందించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో అపారమైన వనరులు ఉన్నాయని, వాటికి తోడు రాష్ట్రానికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడే పెద్ద బ్రాండ్ అని, ఆయన మీద ఉన్న అపారమైన విశ్వాసంతో రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు తరలి వస్తాయనే ఆశాభావాన్ని మంత్రి వ్యక్తం చేశారు. రాష్ట్రానికి వచ్చే పెట్టుబడిదారులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా ఒకే పాయింట్ లో అన్ని అనుమతులు మంజూరు చేసే విధానాన్ని కూడా అమల్లోకి తేనున్నామన్నారు. రాష్ట్ర రాజధాని అమరావతికి దగ్గర్లో ఉన్న కృష్ణాజిల్లా మల్లవల్లి పారిశ్రామిక వాడలో తమ ప్రభుత్వ హయాంలో ఎకరం రూ.8 నుండి 16 లక్షల వరకూ ఉంటే, గత ప్రభుత్వం ఆ ధరను రూ.85 నుండి 90 లక్షల వరకూ పెంచడం జరిగిందన్నారు. ఈ పారిశ్రామిక వాడలో భూముల రేట్లు తగ్గించి, పెట్టుబడులకు ఊతం ఇవ్వాలని ముఖ్యమంత్రి అదేశించారని, అందుకుతగ్గట్టుగాకూడాతగుచర్యలుతీసుకుంటామన్నారు. అదే విధంగా ఇప్పటికే రాష్ట్రంలో ఓర్వకల్లు, కృష్ణపట్నం, ఏపీ బల్క్ డ్రగ్ పార్క్, కొప్పర్తి క్లస్టర్లు ఉన్నాయని, వాటికి అదనంగా నూతనంగా మరో నాలుగు పారిశ్రామిక క్లస్టర్లను కుప్పం, లేపాక్షి సత్యసాయి జిల్లా, శ్రీకాకుళం జిల్లా మూలపేట, ప్రకాశం జిల్లాలోని దొనకొండ లలో అభివృద్ధి పర్చాలని ముఖ్యమంత్రి ఆదేశించారని, రానున్న రోజుల్లో వాటిని కూడా అభివృద్ధి పర్చనున్నట్లు తెలిపారు. రానున్న ఏడాదిలో రూ.1350 కోట్లతో చిత్తూరు నోడ్ ను అభివృద్ధి పర్చనున్నట్లు తెలిపారు. ప్రస్తుత రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో పిపిపి విధానాన్ని కూడా అమల్లోకి తేనున్నట్లు తెలిపారు. రూ.75 వేల కోట్లు పెట్టుబడులతో బిపిసిఎల్ రాష్ట్రానికి రాబోతున్నదని, అయితే దాన్ని ఎక్కడ పెట్టాలనే విషయాన్ని ముఖ్యమంత్రి 90 రోజుల్లో నిర్ణయించనున్నట్లు తెలిపారు. విన్ ఫాస్ట్ సంస్థ రాష్ట్రంలో ఎలక్ట్రికల్ కార్ల పరిశ్రమ పెట్టాలని ముందుకు వచ్చినా గత ప్రభుత్వం పట్టించుకోక పోవడంతో తమిళనాడు వెళ్లిపోయారన్నారు. అయితే మా విజ్ఞప్తి మేరకు కృష్ణపట్నంలో బ్యాటరీ పరిశ్రమ ఏర్పాటుకు విన్ ఫాస్ట్ ముందుకు వచ్చిందన్నారు. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపన విషయంలో గత ప్రభుత్వం పూర్తి స్థాయిలో నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించిన ఫలితంగా పలు పరిశ్రమలు రాష్ట్రం నుండి తరలిపోయాయన్నారు. రాష్ట్రంలో గత పదేళ్ల కాలంలో దాదాపు రూ.11 లక్షల కోట్లు మేర పెట్టుబడులు పెట్టడం జరిగితే పెద్ద ఎత్తున 2014-19 మధ్య కాలంలోనే రూ.7 లక్షల కోట్ల పెట్టుబడులు గ్రౌండ్ అయ్యాయన్నారు. ఏపిఐఐసి భూముల కేటాయింపు విషయంలో 2014-19 మధ్య కాలంలో 14 వేల ఎకరాలు పరిశ్రమలకు కేటాయించడం, ఆ భూముల్లో పరిశ్రమలను కూడా స్థాపించడం జరిగిందన్నారు. అయితే 2019-24 మధ్య కాలంలో 6,700 ఎకరాల భూములను కేటాయిస్తే వాటిలో ఎన్ని పరిశ్రమలు స్థాపించారు అనే విషయంలో ఏమాత్రం స్పష్టత లేదన్నారు. గత ప్రభుత్వ హయాంలో పరిశ్రమలు ఏమీ సరిగా స్థాపించడం జరుగలేదని, సింగిల్ విండో విధానం కూడా సక్రమంగా అమలు కాలేదని, అయితే పేపర్ వర్కు బాగా చేయడం వల్లే ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెజ్ లో రాష్ట్రం ప్రథమ స్థానంలో నిలిచిందనే విషయాన్ని కేంద్ర ప్రభుత్వ అధికారులే స్పష్టంచేశారన్నారు. గత పదేళ్ల కాలంలో ఎం.ఎస్.ఎం.ఇ.లకు ప్రోత్సాహకాలను అందజేసే విషయాన్ని పరిశీలిస్తే 2014-19 మధ్య కాలంలో 66 శాతం మేర ప్రోత్సాహకాలను విడుదల చేయడం జరిగితే, గత ప్రభుత్వ హయాంలో కేవలం 34 శాతం ప్రోత్సాహకాలనే విడుదల చేయడం జరిగిందన్నారు.

# స్వచ్ఛంద పదవి విరమణ ఏ ఎస్ ఐ దశరథ రామిరెడ్డిఏ ఎస్ ఐ దశరథ రామిరెడ్డిని ఘనంగా సన్మానించిన నంద్యాల రెండవ పట్టణ ఇ\.తి రాజా రెడ్డి , స్టేషన్ సిబ్బంది...

**తోటి బ్యాచ్ మెట్ ల మధ్య ఆత్మీయ సన్మానం...**



నంద్యాల జులై 31×35 సంవత్సరాల పాటు తన విధులను నిబద్ధతతో నిర్వహించి శేష జీవితం కుటుంబంతో , బంధుమిత్రులతో కలిసి సంతోషంగా జీవించాలనే ఉద్దేశంతో స్వచ్ఛందంగా పదవి విరమణ పొందడం చాలా సంతోషంగా ఉందన్నారు సహచర ఉద్యోగస్తులతో పనిచేయడం సంతోషంగా ఉందని ఏఎస్ఐ దశరథ రామిరెడ్డితెలిపారు అనంతరం రెండవ పట్టణం సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజారెడ్డి పాల్గొని దశరథ రామిరెడ్డి రెడ్డిదంపతులను హాలో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో రెండవ పట్టణ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు


# వాసంతి కుటుంబానికి ప్రభుత్వము ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి



నంద్యాల జులై 31ముచ్చుమరి అమ్మాయి వాసంతి శవాన్ని ఇన్ని రోజులైనా కూడా కనిపెట్టలేనిప్రభుత్వం కుటుంబానికి ఆ ఇంట్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి ఆ కుటుంబానికి 50 లక్షలు డబ్బులు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ వడ్డెర సంఘం రాష్ట్ర కార్యదర్శి చెల్లా వెంకటేష్ డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాజకీయ నాయకుల పిల్లలు తప్పులు చేస్తుంటే తెలిసి కూడా బయటికి పెట్టకుండా లో లోపల రాజకీయాలు చేసుకుంటూ ఒకవేళ పోలీసులైన పట్టుకుంటే పోలీసులపై రాజకీయాలు చేస్తూ పోలీసులను బదిలీలు చేస్తున్నారు మనిషి పుడితే రాజకీయమే మనిషిని హత్య చేసిన రాజకీయమే ఆరు సంవత్సరముల అమ్మాయి దగ్గర నుంచి 60 ఏళ్ల వృద్ధుల వరకు అత్యాచారాలు చేస్తుంటే కొన్నాళ్లు జైల్లో పెట్టడం బాగామేపి మళ్ళీ బయటికి రావడం అమ్మాయిలాని వేధిస్తున్నారని తెలిపారు పోలీసులు కంప్లైంట్ ఇస్తే రాజకీయం చేసి బయటికి తీస్తారు మళ్ళీ నా మీద కంప్లైంట్ ఇస్తావా అని అమ్మాయిని చంపడం ఇది రాజకీయం బహిరంగంగా ఉరి తీసే విధంగా కానీ ఎన్కౌంటర్ చేసే జీవోలు తేవాలి లేదా ప్రతి ఊరి గ్రామం బయట సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి లేని పక్షంలో అన్ని ప్రజాసంఘాలను కలుపుకొని ముచ్చుమరి గ్రామంలో దీక్షలు చేయడానికి సన్నాహాలు చేస్తున్నాం అని తెలిపారు ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

# బొజ్జా దశరథరామిరెడ్డి ఇంటికి ప్రొద్దుటూరు, నందికొట్కూరు శాసనసభ్యులు

నంద్యాల జూలై 31 సోమవారం నంద్యాల జిల్లా నీటి పారుదల సలహా మండలి సమావేశానికి వచ్చిన ప్రొద్దుటూరు శాసనసభ్యులు నంద్యాల వరదరాజులరెడ్డి, నందికొట్కూరు శాసనసభ్యులు గిత్తా జయసూర్య, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాండ్ర శివానందరెడ్డి సమావేశం అనంతరం పట్టణంలోని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి ఇంటికి రావడం జరిగిందని తెలిపారు నూతనంగా ఎన్నికైన శాసనసభ్యులను దశరథరామిరెడ్డి, సమితి నాయకులు సన్మానించి అభినందనలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం గత అక్టోబరులో తీసుకొచ్చిన కృష్ణా నదీ జలాల పునఃపంపిణీ గెజిట్ వలన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తీవ్రంగా నష్టపోతుందని ఈ చీకటి చట్టంతో సాగునీటి రంగం దెబ్బతినడమే గాకుండా, రాష్ట్ర సమగ్రాభివృద్ధిపైన కూడా తీవ్ర ప్రభావం చూపుతుందని దశరథరామిరెడ్డి వారికి వివరించారు. ఈ చీకటి చట్టం ఉపసంహరించుకునేలా కేంద్ర ప్రభుత్వం మీద ముఖ్యమంత్రి ఒత్తిడి తెచ్చేలా మన ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని వారిని కోరారు. శ్రీశైలం ప్రాజెక్టుకు ఎగువ నుంచి వస్తున్న వరద, రిజర్వాయర్ల, పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ నుండి నీటి విడుదల, ఎస్ ఆర్ బి సి హంద్రీ-నీవా, గాలేరు - నగరి,



తెలుగుగంగ ప్రాజెక్టులకు,కె.సి.కెనాల్ కు నీటి విడుదల అంశాలతో పాటు గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మాణం, కర్నూలులో కె ఆర్ ఎం బిఏర్పాటు తదితర అంశాలపై చర్చించారు.గత ఏడుసంవత్సరాల నుండి మరమ్మత్తులు లేక నిరుపయోగంగా ఉన్న అలగనూరు రిజర్వాయర్ కు శాశ్వత మరమ్మత్తులు చేపట్టేలని కోరారు.వరద నీటితో రిజర్వాయర్లను, చెరువులని పూర్తిగా నింపాలని, భవిష్యత్తులో త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో రాయలసీమ సాగునీటి సాధన సమితి నాయకులు తదితరులు పాల్గొన్నారు

EDITED,PRINTED,PUBLISHED AND OWNED BY PERUMALLA CHENNAKESHAVULU PRINTED AT UTTEJITHA PRINTERS, H.NO: 46/801, BUDHAWARAPETA, KURNOOL DIST. - 518001, ANDHRA PRADESH, INDIA. PUBLISHED AT H.NO: 43/217A, N R PETA, KURNOOL DIST., ANDHRA PRADESH, INDIA. EDITOR : PERUMALLA CHENNAKESHAVULU.RNI No : APTEL 2020/80757